# విద్యార్థుల కోసం ప్రత్యేక బస్సులు నడపాలి

నవతెలంగాణ-డిండి



విద్యార్థుల కోసం ప్రత్యేక బస్సులు నడవాలని ఏబీవీపీ పట్టణ కార్యదర్శి గౌర్రె కార్తీక్ కోరారు.శనివారం ఆయన విలేకర్లతో మాట్లాడారు.డిండి నగరానికి వస్తున్న విద్యార్థులు బస్సుల వల్ల సమస్యలు ఎదురుకుంటున్నారని, బస్సులు సమయానికి రాక కళాశాలలకు స్కూళ్లకు వెళ్లే విద్యార్థులు ఇబ్బంది పడ్తున్నారన్నారు.బస్సులలో సామర్థ్యానికి మించి ప్రయాణం చేస్తున్నారని,తద్వారా ప్రమాదాలు జరిగే అవకాశంఉందన్నారు.ఈ కార్యక్రమంలో కార్యవర్గ సభ్యుడు సన్నీబాబు, కాలేజ్ కార్యదర్శి ఎన్.ప్రవీణ్, కళాశాలప్రెసిడెంట్ సంతోష్, కళాశాల జాయింట్ సెక్రెటరీ సాయికిరణ్, కళాశాల సోషల్ మీడియా ఇన్‌చార్జి అరవింద్,విద్యార్థులు పాల్గొన్నారు.


నవతెలంగాణ 1

సమగ్ర తెలుగు దినపత్రిక

# నల్లగొండ

ఆదివారం జనవరి 07, 2024 www.navatelangana.com


# సిబ్బంది అందరూ బాగుండాలని ప్రార్థనలు

- డీఆర్డీఓ పీడీ కాలిందిని

నవతెలంగాణ -నల్గొండ కలెక్టరేట్

నల్లగొండ జిల్లా గ్రామీణ అభివృద్ధి సంస్థ కార్యాలయంలో గత బుధవారం కార్యాలయ ఉద్యోగులు, సిబ్బంది సమక్షంలో అందరూ బాగుండాలని సర్వమత ప్రార్ధనలు నిర్వహించామని డీఆర్డీఓ పీడీ కాలిందిని శనివారం ఒక ప్రకటనలో తెలిపారు.' ప్రజాపాలనను గాలికొదిలేసిన పీడీ' వార్తా కథనానికి ఆమె వివరణ ఇచ్చారు. తమ కార్యాలయంలో ఎక్కడా అవినీతికి తావులేదని పేర్కొన్నారు. సిబ్బందిపై ఎలాంటి వేధింపులు కూడా లేవని తెలిపారు. కార్యాలయంలో చేసిన ప్రార్థనల్లో సిబ్బందంతా ఆనందంగా పాల్గొన్నారని పేర్కొన్నారు.

# ముగిసిన ప్రజాపాలన సభలు



నవతెలంగాణ-భువనగిరి

ఉమ్మడి నల్లగొండ జిల్లాలో ప్రజాపాలన అభయహస్తం దరఖాస్తులు

స్వీకరణ ముగిసింది. గత నెల 28 నుంచి నేటి వరకు అన్నీ గ్రామ పంచాయతీలు, మున్సిపాలిటీలు, కార్పొరేషన్లలో వార్డుల వారీగా ప్రజల వద్ద నుంచి అధికారులు దరఖాస్తులు స్వీకరించారు. చివరి రోజు పెద్ద ఎత్తున దరఖాస్తులు వచ్చినట్లు తెలుస్తోంది.

గడువు ముగియడంతో ఇప్పటి వరకు యాదాద్రిభువనగిరి జిల్లాలో 2 లక్షలా 17వేలు దరఖాస్తులు ఉండవచ్చని ప్రభుత్వ వర్గాలు ప్రాథమికంగా అంచనా వేస్తున్నాయి. మహాలక్ష్మి, ఇందిరమ్మ ఇండ్ల కోసం ఎక్కువ దరఖాస్తులు వచ్చినట్లు సమాచారం. వచ్చిన దరఖాస్తులను ప్రత్యేక సాఫ్ట్ వేర్లోకి అప్ లోడ్ చేసే కార్యక్రమానికి ప్రభుత్వం ఇప్పటికే ప్రారంభించింది. ఈ ప్రక్రియను ఈనెల 17న పూర్తి చేయాలని ఇప్పటికే ఆదేశాలు జారీ చేశారు. డాటా ప్రాసెసింగ్ పూర్తి అయిన అనంతరం ఆరు గ్యారెంటీల్లోని స్కీమ్ లబ్దిదారులను ప్రభుత్వం ఎంపిక చేయనుంది.

| ఉమ్మడి జిల్లాలో వచ్చిన దరఖాస్తులు | |
|---|---|
| సూర్యాపేట జిల్లా | 79,539 |
| నల్లగొండ జిల్లా | 5,25444 |
| భువనగిరి జిల్లా | 2,17000 |

**గడువు ముగిసినా దరఖాస్తులు ఇవ్వొచ్చు**

గ్రామ సభల్లో దరఖాస్తుల స్వీకరణ ముగిసినా ప్రజల వద్ద నుంచి దరఖాస్తులు స్వీకరిస్తామని ఇదివరకే సీఎం రేవంత్ రెడ్డి చెప్పిన ప్రకారం.. రేపటి నుంచి తహసిల్దార్, ఎంపీడీవో కార్యాలయాల్లో దరఖాస్తులు స్వీకరించనున్నారు. ఈ స్పెషల్ డ్రైవ్లో అధికారులే గ్రామాలు, వార్డులలో దరఖాస్తులు స్వీకరించారు. ఈ కార్యక్రమం కోసం ప్రభుత్వం ఉమ్మడి జిల్లాకు నోడల్ అధికారులను నియమించారు. ఇకపై గ్రామసభల్లో కాకుండా మండల కార్యాలయాల్లో దరఖాస్తులు స్వీకరించనున్నారు. ఈ మేరకు దరఖాస్తులు చేయని వారు ఎవరూ అందోళన చెందవద్దని దరఖాస్తుల ప్రక్రియ కొనసాగుతుందని అధికారులు వెల్లడించారు.

# ఆదివాసి చెంచు గ్రామాలకు మౌలిక వసతులు

- ఇన్‌చార్జి కలెక్టర్ హేమంత్ కేశవ్ పాటిల్



నవతెలంగాణ -నల్గొండ కలెక్టరేట్

ప్రధాన మంత్రి జనజాతి ఆదివాసీ న్యాయ మహా అభియాన్ (పీఎం-జన్‌మన్) కార్యక్రమం కింద కేంద్ర ప్రభుత్వం ఆదివాసీ చెంచు గ్రామాలకు మౌలిక వసతులు కల్పించి సంపూర్ణ అభివృద్ధి చేయనున్నట్లు ఇన్‌చార్జి జిల్లా కలెక్టర్ హేమంత కేశవ్ పాటిల్ తెలిపారు.శనివారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో ప్రధాన మంత్రి జనజాతి ఆదివాసీ న్యాయ మహా అభియాన్ (పీఎం-జన్‌మన్) కార్యక్రమం పై పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా ఆయన అవగాహన కలిగించారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో కలెక్టర్ మాట్లాడుతూ 11 కీలకమైన అంశాలపై దృష్టి సారించి మొత్తం రూ.24,104 కోట్ల రూపాయల బడ్జెట్ కేంద్ర ప్రభుత్వం కేటాయింపు చేసినట్లు తెలిపారు. నల్లగొండ జిల్లాలోని పెద్దవూర, చందంపేట, గుండ్లపల్లి, నేరేడుగోమ్ము మండలాల పరిధిలోని నెల్లికల్, చిత్రియాల, గోనబోయిన పల్లె, కంబాలపల్లి, రేకుల వలయం, పొగిళ్ల, తిమ్మాపూర్, గన్నేరులపల్లి గ్రామపంచాయతీ పరిధిలోని చెంచు జనాభాకు ఈ సంక్షేమ కార్యక్రమాలు అందేలా అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. ఈ పథకం అమలులో భాగంగా పక్కా గృహాల మంజూరు, అనుసంధాన రోడ్లు, కుళాయి నీటి సరఫరా, హాస్టళ్ల నిర్మాణం, వృత్తి విద్యా నైపుణ్యాభివృద్ధి, సంచార మెడికల్ వైద్య సేవలు, అందరికీ పోషకాహారం, అంగన్వాడీ కేంద్రాల ఏర్పాటు, ఉన్నత జీవన ప్రమాణాలు, సుదూర మారు మూల ప్రాంతాలకు టెలిఫోన్ సౌకర్యం కల్పించడం, మొదలగునవి ఆదివాసీ, చెంచు, మొదలగు వారికి అందించేలా ప్రణాళికలు సిద్ధం చేయాలని ఆయా శాఖల అధికారులను ఆదేశించారు. అదే విధంగా పీఎం - జన్ మన్ కింద ఆదివాసీ లకు ఆధార్ కార్డు, బ్యాంకు అకౌంట్, కులం సర్టిఫికేట్, జన్ దన్ బ్యాంకు అకౌంట్, మొదలగునవి వారి చేత ధరకాస్తు చేయించి అందేలా అధికారులు చర్యలు తీసుకోవాలని తెలిపారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ రెవెన్యూ జె. శ్రీనివాస్, జిల్లా గిరిజన సంక్షేమ అభివృద్ధి అధికారి రాజ్ కుమార్, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# మహిళా రక్షణలో షీ టీమ్ బృందాలు

- మహిళలను వేదిస్తే కఠిన చర్యలు తప్పవు
- నల్లగొండ జిల్లా పరిధిలో 2023 సంవత్సరంలో 275 ఫిర్యాదులకు పరిష్కారం
- ఫిర్యాదుల స్వీకరణకు ఆధునిక సాంకేతిక పరిజ్ఞానం
- ఎస్పీ చందనా దీప్తి



నవతెలంగాణ-నల్లగొండటౌన్

రాష్ట్ర వ్యాప్తంగా జన సమూహాలు ఎక్కువగా ఉండే ప్రాంతాలతో పాటు బస్టాండ్లు, రైల్వే స్టేషన్లు, కళాశాలలు, మార్కెట్లు, షాపింగ్ మాల్స్ ఇలా ప్రతి చోటా డేగ కళ్లతో పర్యవేక్షణ చేస్తూ లైంగిక వేధింపులు, ఈవ్ టీజింగ్ మొదలు ప్రతి అంశంలో మహిళలకు ధైర్యాన్ని కల్పిస్తూ నిరంతరం షీ టీం బృందాలతో ముందుకు సాగుతున్నాయని శనివారం జిల్లా ఎస్పీ చందనా దీప్తి తెలిపారు. నల్లగొండ షీ టీమ్స్ బృందాలు రక్షణ కల్పించే విషయంలోనే కాదు మహిళలు నేరుగా పోలీస్ స్టేషన్లకు రావాల్సిన అవసరం లేకుండా సాంకేతిక పరిజ్ఞానాన్నిపూర్తి స్థాయిలో వినియోగించుకుంటూ డయల్ 100 ద్వారా, పోలీస్ శాఖ విడుదల చేసిన క్యూఆర్ కోడ్ స్కానింగ్ పద్ధతిలో, వాట్స్ అప్ లాంటి సామాజిక మాధ్యమాల ద్వారా పిర్యాదు చేసే అవకాశాన్ని మహిళలకు కల్పించి నిరంతరం షీ టీమ్స్ వారి వెన్నంటి నిలిచేలా ముందుకు సాగుతున్నదన్నారు. నల్లగొండ జిల్లా పరిధిలో పాఠశాలలు, కళాశాలల విద్యార్థినులకు, మహిళా ఉద్యోగులకు, గ్రామాలలో అవగాహన కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు తెలిపారు.జిల్లాలో చైల్డ్ మారేజి, గర్భస్థ శిశువులను అబార్షన్, చిన్న ఆడపిల్లలను అమ్ముకోవడము, లింగ నిర్ధారణ, లైంగిక వేదింపులు, గంజాయి, మత్తుపదార్థాలు, అలవాటు ఉండి మీ ఇంటిపక్కలలో వీధిలో ఇబ్బందులకు గురి చేస్తే, జిల్లా ఎస్పీ 8712670200, నల్లగొండ షీటీమ్ 87126770235, మిర్యాలగూడ షీటీం 8096004465 నెంబర్లతో పాటు షీ టీమ్ ఇంఛార్జి సిఐ గోపి 8712596748 , మిర్యాలగూడ ఎస్ఐ కోటేష్ 8096004465 నెంబర్లకు సమాచారం అందించాలని, మీ సమాచారం గోప్యంగా ఉంచబడుతుందని తెలిపారు. సామాజిక మధ్యమాలైన ఫేస్ బుక్, ఇన్స్టాగ్రం లాంటి ఫ్రెండ్ రిక్వెస్ట్ పెట్టి వాటి ద్వారా పరిచయం పెంచుకోవడం సరికాదన్నారు. వాట్సప్ ఫోటోలను స్క్రీన్ షాట్ తీసుకొని వాటిని మార్ఫింగ్ చేసి వాటినే ఆ అమ్మాయికి పంపి బ్లాక్ మెయిల్ చేస్తున్నారని, అందువల్ల మహిళలు, యువతులు, అమ్మాయిలు చాలా జాగ్రత్తగా ఉండాలని తెలిపారు. సామాజిక మాధ్యమాలలో ఫోటోలు షేర్ చేసేటప్పుడు ఆలోచించి పోస్టు చేయాలని అన్నారు. అదే విధంగా పోస్ట్ చేసే ఫోటోలు ప్రైవసీలో ఉండేలా చూసుకోవాలని, సామాజిక మాధ్యమాలలో తెలియని ఫోన్ కాల్స్ వస్తే వాటిని ఎత్తవద్దని పేర్కొన్నారు.

# స్వయం ఉపాధితో ఆర్థికంగా ఎదగండి

నవతెలంగాణ-నకిరేకల్

యువత స్వయం ఉపాధిని ఏర్పరచుకొని ఆర్థికంగా ఎదగడం అభినందనీయమని' ఎమ్మెల్యే వేముల వీరేశం పేర్కొన్నారు. శనివారం మండలంలోని నోముల గ్రామానికి చెందిన బొల్లికొండ లింగయ్య నకిరేకల్ పట్టణంలో నూతనంగా ఏర్పాటు చేసిన మెడికల్ హాల్ ను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత ప్రభుత్వం యువత సంక్షేమం కోసం ఎటువంటి చర్యలు తీసుకోలేదన్నారు. ప్రభుత్వం యువత సంక్షేమం కోసం ప్రవేశపెట్టే పథకాలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు పన్నాల రాఘవరెడ్డి, గాజుల సుకన్య యాస కరుణాకర్ రెడ్డి, కుంచం సోమయ్య, సామ రవీందర్ రెడ్డి, వరకాంతం శేఖర్ రెడ్డి, బాదిని రాము, బ్రహ్మదేవర రమేష్, కందాల వెంకటరెడ్డి, అలకుంట్ల సైదులు తదితరులు పాల్గొన్నారు.

# యూటీఎఫ్ క్యాలెండర్ ఆవిష్కరణ

నవతెలంగాణ- నల్గొండటౌన్



తెలంగాణ రాష్ట్ర ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ కనగల్లు మండల కమిటీ అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు పగిళ్ల సైదులు, దాసరి ప్రభాకరు, కోశాధికారి ఉజ్జిని అశోక్, ఆధ్వర్యంలో శనివారం కనగల్ మండల కేంద్రంలోని పాఠశాలలో కనగల్లు మండల విద్యాధికారి తరిరాములు, యుటిఎఫ్ క్యాలెండర్ను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ఎడవెల్లి పాఠశాల ప్రధానోపాధ్యాయులు విజయలక్ష్మి, నోడల్ అధికారి వెంకటరామిరెడ్డి, ఉపాధ్యాయులు కనకయ్య, విజయేందర్,పద్మ, లిల్లిమేరి, అరుణ,వసంత, కళావతి, రమాదేవి, లావణ్య, చందన, ఝాన్సీ, ప్రేమలత, శ్రీరంజని, ఉదయరాణి, ఉమారాణి, చిన్నయ్య తిరుమలేశ్, సత్తయ్య, పాల్గొన్నారు.

# ఆరు గ్యారంటీలను పక్కాగా అమలు చేస్తాం



- ఎమ్మెల్యే వేముల వీరేశం

నవ తెలంగాణ- కేతపల్లి

తమ ప్రభుత్వం ప్రకటించిన ఆరు గ్యారెంటీలను పక్కగా అమలు చేస్తామని నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం అన్నారు. కేతపల్లి మండలంలోని చీకటి గూడెం గ్రామంలో శనివారము ప్రజాపాలన గ్రామసభను ప్రారంభించి మాట్లాడారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వేముల వీరేశం మాట్లాడుతూ అర్హులైన పేదలందరికీ, బడుగు బలహీన వర్గాలలో వెలుగులు నింపాలని ఎన్నికలకు ముందే తెలంగాణ ఇచ్చిన తల్లి సోనియా గాంధీ 6 గ్యారెంటీలను ప్రకటించారని చెప్పారు. ప్రజలు ప్రజాపాలన కార్యక్రమం ద్వారా 6 గ్యారంటీలకు దరఖాస్తు చేసుకుని లబ్ధి పొందాలని కోరారు. గ్రామ సర్పంచి కోట వెంకటేశ్వరరావు అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో ఎంపీపీ పెరుమాల శేఖర్ తాసిల్దార్ ఎన్ మధుసూదన్ రెడ్డి పిఎసిఎస్ చైర్మన్ బోల్ల వెంకట్ రెడ్డి ఎంపీటీసీ సభ్యులు దాచేపల్లి నర్మద మాజీ జెడ్పిటిసి సభ్యులు కోట మల్లికార్జున రావు కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కోట పుల్లయ్య వివిధ ప్రభుత్వ శాఖల అధికారులు పలువురు కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు

# అర్హులందరికీ ఆరు గ్యారంటీలు అమలుచేస్తాం

నవతెలంగాణ-పెద్దవూర



అరుహులైన ప్రతి ఒక్కరికి ఆరు గ్యారెంటీలను ప్రభుత్వం అమలు చేస్తుందని మాజీ జెడ్పీ వైస్ చైర్మెన్ కర్నాటి లింగారెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు తుమ్మలపల్లి చంద్రశేఖర్‌రెడ్డి అన్నారు.శనివారం ప్రజాపాలన కార్యక్రమాన్ని చలకుర్తిలో ప్రారంభించి మాట్లాడారు.సీఎం రేవంత్‌రెడ్డి ప్రవేశపెట్టిన పథకాలు అందరికి అందేలా చూడాలని తెలిపారు.కాంగ్రెస్ ప్రవేశ పెట్టిన రైతు భరోసా, మహాలక్ష్మి పథకం, ఇందిరమ్మ ఇండ్లు, గృహజ్యోతి వంటి ప్రతి హామీలను నెరవేరుస్తామని తెలిపారు.ఆరోగ్యశ్రీ కింద రూ.10లక్షల వరకు ఉచిత వైద్యం అందిస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు తుమ్మలపల్లి సర్పంచ్ తుమ్మలపల్లి లలితవెంకట్‌రెడ్డి, తహసీల్దార్ సరోజ, హన్మంతరెడ్డి, వార్డుసభ్యులు తుమ్మలపల్లి సుధాకర్‌రెడ్డి, కార్యదర్శి దస్నాయక్, ఏఈఓలు రాము, ఆంజనేయులు, సీతార, అంగన్‌వాడీ టీచర్లు, ఆశావర్కర్లు, అధికారులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్‌లో కౌన్సిలర్ల చేరిక



నవతెలంగాణ -నకిరేకల్

నకిరేకల్ పట్టణంలోని బీఆర్ఎస్ పార్టీకి చెందిన ఇరువురు కౌన్సిలర్లు శనివారం స్థానిక ఎమ్మెల్యే వేముల వీరేశం సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. 12వ వార్డు కౌన్సిలర్ భానోతు వెంకన్న 14వ వార్డు కౌన్సిలర్ గడ్డం లక్ష్మీనరసింహస్వామి కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ కార్యక్రమంలో పూజర్ల శంభయ్య, దైద రవీందర్, చామల శ్రీనివాస్, నకిరేకంటి ఏసు పాదం, పన్నాల రాఘవరెడ్డి, నాగులంచ వెంకటేశ్వరరావు, గాజుల సుకన్య, యా స కరుణాకర్ రెడ్డి, కౌన్సిలర్లు కందాల భిక్షం రెడ్డి, గడ్డం స్వామి, బానోతు వెంకన్న, శీను, రాజు, గాదగోని కొండయ్య , బ్రహ్మదే వర రమేష్, ప్రవీణ్ పాల్గొన్నారు.

# ఆరుగ్యారంటీస్కీములకు కాంగ్రెస్ కట్టుబడి ఉంది

గ్రంథాలయ మాజీ చైర్మెన్ రేఖల భద్రాద్రి

నవతెలంగాణ -నల్గొండ టౌన్



కాంగ్రెస్ ప్రభుత్వం ఆరు గ్యారంటీ స్కీములకు కట్టుబడి ఉందని జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ చైర్మన్, ఏఐసిఎఫ్ ఉమ్మడి నల్గొండ జిల్లా కన్వీనర్ రేకల భద్రాద్రి అన్నారు. శనివారం ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి నెల రోజులు గడవకముందే ప్రతిపక్ష బీఆర్ఎస్ పార్టీ 420 అంటూ ఆరోపణలు చేయడం సరైన విధానం కాదన్నారు. అధికారం కోల్పోవడంతో బీఆర్ఎస్ పార్టీ నేతలు నోటికి వచ్చినట్లుగా మాట్లాడుతున్నారని అన్నారు. ఎన్నికలలో ఇచ్చిన మాటకు కట్టుబడి ఉండి అధికారంలోకి వచ్చిన వారం రోజులలోనే 6 గ్యారంటీలలో రెండు స్కీములను ఇప్పటికే అమలు చేసిందన్నారు. ఈ నెలలో మరో రెండు అమలు చేయడానికి శ్రీకారం చుడుతుందన్నారు. దీనిపై సీఎం రేవంత్ రెడ్డి నేతృత్వంలో రాష్ట్ర మంత్రులంతా సమీక్ష కూడా నిర్వహించడం జరిగిందని పేర్కొన్నారు. అయినప్పటికీ ప్రతిపక్ష బీఆర్ఎస్ పార్టీ ఆరోపణలు చేస్తుందని తెలిపారు.ఉమ్మడి నల్గొండ జిల్లా నుంచి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి, ఉత్తంకుమార్ రెడ్డిలకు మంత్రి పదవులు దక్కడంతో అన్ని రంగాలలో అభివృద్ధి చెందుతుందని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన హామీలను ఒక్కొక్కటిగా అమలు చేస్తూ ముందుకు పోతుందని పేర్కొన్నారు. ఇప్పటికైనా బీఆర్ఎస్ పార్టీ నేతలు కాంగ్రెస్ ప్రభుత్వంపై చేస్తున్న ఆరోపణలు మానుకోవాలని సూచించారు. క్రిస్టియన్లు ఎన్నికల ముందు ఎన్నికల తర్వాత కూడా కాంగ్రెస్ పార్టీకి ఎల్లవేళలా అండగా ఉంటారని స్పష్టం చేశారు.కాంగ్రెస్ ప్రభుత్వం హయాంలోనే క్రిస్టియన్లకు న్యాయం జరుగుతుందని, సంక్షేమ పథకాలు అందుతాయని పేర్కొన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం పట్ల క్రిస్టియన్లు ఎంతో విశ్వాసంతో ఉన్నారని స్పష్టం చేశారు.

# చెరువులో నీరు నిల్వ ఉండేలా అధికారులు చర్యలు చేపట్టాలి

నవతెలంగాణ-మిర్యాలగూడరూరల్

పట్టణంలోని పందిర్లపల్లి చెరువులో నీరు ఎల్లప్పుడు నిల్వ ఉండేలా అధికారులు చర్యలు తీసుకోవాలని సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు బంటు వెంకటేశ్వర్లు కోరారు. శనివారం ఆయన సీపీఐ నాయకులతో కలిసి ఆర్డీవో చెన్నయ్యకు వినతిపత్రం అందచేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చెరువు కింద ఉన్న రైతులు రబీ కోసం వరినారు పోసుకున్నారని, చెరువులో నీరు లేనందున గత అనుభవాలను దృష్టిలో ఉంచుకొని సాగుకు అనుమతి ఇవ్వకూడదన్నారు.ఈకార్యక్రమంలో ఎండి.సయిద్, ధీరావత్ లింగానాయక్, కాటం కరుణాకర్, వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

# మృతుల కుటుంబాలకు ఆర్థిక సహాయం

నవతెలంగాణ-నకిరేకల్

మండలంలోని నర్సింహపురం గ్రామానికి చెందిన కొడదల యాదగిరి ఇటీవల గుండెపోటుతో మృతి చెందారు. అదేవిధంగా చిట్టిమల్ల శంకర్ అనారోగ్యంతో మృతిచెందగా ఇరు కుటుంబాలను శనివారం స్థానిక ఎమ్మెల్యే వేముల వీరేశం సందర్శించి పరామర్శించారు. కుటుంబ సభ్యులకు ఆర్థిక సహాయం అందజేశారు. మండలంలోని మోదిని గూడెం గ్రామానికి చెందిన అనుముల నాగయ్య, నకిరేకల్ మున్సిపాలిటీ పరిధిలోని నాలుగవ వార్డుకు చెందిన మెల్ల రమేష్ ఇటీవల ప్రమాదవశాత్తు గాయపడి ఇంటి వద్ద విశ్రాంతి తీసుకుంటుండగా వారిని పరామర్శించి ప్రస్తుత ఆరోగ్య వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఆయన వెంట సర్పంచులు మాలే నవీన్, పగడాల సైదులు, కౌన్సిలర్లు, కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

# వెలిమినేడు ఇండస్ట్రియల్ పార్క్ రద్దు చేయాలని వినతి

నవతెలంగాణ -చిట్యాల టౌన్

చిట్యాల మండలం వెలిమినేడు గ్రామానికి చెందిన వెలిమినేడు మండల సాధన సమితి అధ్యక్షుడు పోలగోని శివప్రసాద్ శనివారం తెలంగాణ జనసమితి అధినేత, ప్రొఫెసర్ కోదండరాంని హైదరాబాద్ లోని ఆయన నివాసంలో కలిశారు. వెలిమినేడులో ఇండస్ట్రియల్ పార్క్ రద్దు చేయాలని, ఇండస్ట్రియల్ పార్క్ కోసం సేకరించిన అసైన్డు, పట్టా భూములను వెంటనే సదరు రైతులకే ఇచ్చేలా ప్రభుత్వానికి తెలపాలని కోరారు. గత ప్రభుత్వం చేసిన అన్యాయం వల్ల రైతులు తీవ్రంగా నష్టపోతున్నారని, వెంటనే ఈ ప్రక్రియను నిలిపేసేలా సహకరించాలని కోరారు. అదే విధంగా విద్యా వ్యవస్థలో మార్పులు తీసుకురావాలని, అనేక పాఠశాలల్లో కనీసం టాయిలెట్లు కూడా లేవని తెలిపారు. టీచర్ల నియామకం చేపట్టి వెంటనే ఈ సమస్యలన్నింటిని పరిష్కరించి విద్యార్థులకు నాణ్యమైన విద్య అందేలా చూడాలని కోరారు. దీని పై సానుకూలంగా స్పందించిన ప్రొఫెసర్ కోదండరాం ఈ విషయాలన్నింటిని సీఎం రేవంత్ రెడ్డి దృష్టికి తీసుకెళ్లి న్యాయం జరిగేలా చూస్తానని హామీనిచ్చారని శివప్రసాద్ తెలిపారు.

# అదుపుతప్పి లారీ బోల్తా -క్లీనర్ మృతి

నవతెలంగాణ-వేములపల్లి

అదుపుతప్పి లారీ బోల్తా పడడంతో లారీ క్లీనర్ మృతి చెందిన సంఘటన శనివారం తెల్లవారుజామున మండల కేంద్రం సమీపంలో అద్దంకి-నార్కట్‌పల్లి రహదారిపై చోటుచేసుకుంది. వివరాల్లోకి వెళితే మహారాష్ట్రకు చెందిన లారీ నెల్లూరు నుండి బేకరీ లోడుతో మహారాష్ట్రకు వెళుతుండగా వేములపల్లి సమీపంలో అదుపుతప్పి బోల్తా పడింది. లారీలో ఉన్న క్లీనర్ వనవే ఆశిష్ బాలు (18 )ప్రమాదంలో మృతి చెందాడు .ఆశిష్ బాలు మహారాష్ట్రలోని ధరాషివ్ జిల్లా, బెదర్వాడ గ్రామానికి చెందిన వ్యక్తిగా పోలీసులు తెలిపారు. ప్రమాదానికి కారణం డ్రైవర్ నిద్రమత్తులో ఉండటమే కారణమని, కేసునమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్టు పోలీసులు తెలిపారు.

# 'కాంగ్రెస్ పార్టీ సమావేశంలా ప్రజాపాలన'

నవతెలంగాణ-కట్టంగూర్

జనవరి 6టీ రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికలకు ముందు ఇచ్చిన హామీలను అమలు చేసేందుకు ప్రజా పాలన పేరుతో ఏర్పాటు చేసిన గ్రామసభలు కాంగ్రెస్ పార్టీ సమావేశాల్లో మారాయని సీపీఐ(ఎం) మండల కమిటీ సభ్యులు ఇస్మాన్పల్లి ఉపసర్పంచి జాల ఆంజనేయులు ఆరోపించారు. శనివారం ఆయన విలేకరులతో మాట్లాడారు. శనివారం ఇస్మాన్పల్లి గ్రామంలో నిర్వహించిన ప్రజా పాలన కార్యక్రమం కాంగ్రెస్ పార్టీ సమావేశంలో మారిందని స్థానిక ప్రజా ప్రతినిధుల భాగస్వామ్యం లేకుండా పార్టీ నాయకులు, కార్యకర్తలతోనే సమావేశం నిర్వహించారని అన్నారు. ఉపసర్పంచ్ అయిన తనను, వార్డు సభ్యులందరినీ భాగస్వామ్యం చేయకుండా సర్పంచ్ తన ఇష్టానుసారం వ్యవహరించాడని ఆయన ఆరోపించారు. ప్రభుత్వం తరఫున నిర్వహిస్తున్న గ్రామసభలను కొంతమంది నాయకులు సొంత పార్టీ సభల్లాగా వ్యవహరిస్తూ స్థానిక ప్రజా ప్రతినిధుల నో అవమానపరిచే విధంగా వ్యవహరిస్తున్నారని అన్నారు. ప్రజా ప్రతినిధుల భాగస్వామ్యం లేకుండా లబ్ధిదారుల ఎంపిక పారదర్శకత ఎలా ఉంటుందని ప్రశ్నించారు. ఆయనతోపాటు వార్డు సభ్యులు చిలుకూరు జ్యోతి, నిర్మల, అండాలు, పెంజర్ల నాగరాజు ఉన్నారు.

# అరు గ్యారంటీలు అమలు





కట్టంగూర్

నవతెలంగాణ- కట్టంగూర్

అర్హులైన లబ్ధిదారులందరికీ కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన ఆరు గ్యారంటీలను తప్పక అమలు చేస్తామని ఎంపీపీ జెల్లా ముత్తిలింగయ్య అన్నారు. శనివారం మండలంలోని ఇస్మాయిల్ పల్లి గ్రామంలో నిర్వహించిన ప్రజాపాలన గ్రామసభలో ఆయన పాల్గొని మాట్లాడారు. అనంతరం ప్రజల నుండి దరఖాస్తులు స్వీకరించారు. కార్యక్రమంలో ఎంపీడీవో పోరెల్ల సునీత, ఎంపీఓ అత్తర్ ఫర్వేజ్, ఏపిఎం చేగోని వినోద, సర్పంచ్ పులిగిల్ల ఆంజనేయులు, మాజీ జెడ్పిటిసి కట్టంగూర్ ఎంపిటిసి మాద యాదగిరి,స్థానిక ఎంపిటిసి పాలడుగు హరికృష్ణ, కాంగ్రెస్ సీనియర్ నాయకులు సుంకరబోయిన నర్సింహ్మా మాద లింగస్వామి, రేఖల శ్రీను, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

**.చిట్యాలటౌన్** : చిట్యాల మండలంలోని సుంకేనపల్లి గ్రామంలో శనివారం ప్రజాపాలనలో ప్రజల నుండి దరఖాస్తులను మున్సిపల్ చైర్మెన్ కోమటిరెడ్డి చిన్నవెంకట్‌రెడ్డి స్వీకరించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం ప్రవేశపెట్టిన పథకాలను ప్రజలకు అందించడమే ప్రజాపాలన ఉద్దేశమన్నారు.ఈ కార్యక్రమంలో. తహసీల్దార్ దశరథనాయక్ , సర్పంచ్ కక్కిరేణి బొందయ్య, కాంగ్రెస్ నాయకులు ఆవుల యాదయ్య, వార్డుసభ్యులు, ప్రభుత్వఅధికారులు పాల్గొన్నారు.

**మర్రిగూడ** : తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వం చేపట్టిన ప్రజా పాలన అభయస్తం ఆరు గ్యారంటీల దరఖాస్తుల స్వీకరణ కార్యక్రమం శనివారంతో ముగిసింది.గత నెల 28వ తేదీ నుండి జనవరి 6వ తేదీ వరకు మండలంలోని 18 గ్రామపంచాయతీలలో అధికారులు లబ్ధిదారుల నుండి దరఖాస్తుల స్వీకరించారు.మండలంలోని 18 గ్రామపంచాయతీలో అజ్జిలాపురం 354, దామెర భీమనపల్లి 874, కమ్మగూడ 532, కుదాభక్షపల్లి 1101, కొండూరు 361,కొట్టాల 262, లెంకలపల్లి 857, మర్రిగూడ 1028, మేటి చందాపురం 347, రాజపేట తండా 208, రాంరెడ్డి పల్లి 962, సరంపేట 504, శివన్నగూడ 1237, తమ్మడపల్లి 398, తిరుగండ్లపల్లి 538, వట్టిపల్లి 654, వెంకేపల్లి 372, ఎరగండ్లపల్లి 1008, మొత్తం మండల వ్యాప్తంగా 18 గ్రామపంచాయతీలో కలిపి డిసెంబర్ 28 నుండి జనవరి 6 వరకు 13285 దరఖాస్తులను స్వీకరించామని,జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు మండల తాసిల్దార్,ఎంపీడీవో ఆధ్వర్యంలో శనివారం నుండి తీసుకున్న దరఖాస్తులకు డేటా ఎంట్రీ ప్రాసెసింగ్ మొదలైందని జనవరి 17 వరకు పూర్తి చేయాలని కలెక్టర్ ఆదేశించారని తాసిల్దార్ బక్క శ్రీనివాసులు తెలిపారు.

**నాంపల్లి** : తెలంగాణ ప్రభుత్వం ఎన్నికల హామీలో ఇచ్చిన ఆరు గ్యారెంటీలలో ఐదు గ్యారంటీలను అమలుపరిచే ఉద్దేశంతో చేపట్టిన ప్రజా పాలన కార్యక్రమం శనివారం రోజుతో ముగిసింది. శనివారం నాంపల్లి మండలంలోని మహ్మదాపురం మేళ్లవాయి, ఫకీర్‌పురం, మల్లపురాజుపల్లి గ్రామాలలో అభయహస్తం దరఖాస్తులను ప్రజలనుండి అధికారులు స్వీకరించారు. ఈ కార్యక్రమాలలో నాంపల్లి జెడ్పీటీసీ ఎలుగోటి వెంకటేశ్వరరెడ్డి పాల్గొని అధికారులు స్వీకరించిన దరఖాస్తులలోని ఐదు గ్యారెంటీలకు సంబంధించిన హామీలను గురించి ప్రజలకు వివరించారు.మండలంలో 32 గ్రామపంచాయతీల 8 రోజులలో ఐదు గ్యారంటీల కోసం 14370, ఇతర దరఖాస్తులు 2814 రావడం జరిగిందని మండల పరిషత్ అభివృద్ధి అధికారి కె.శేషుకుమార్ తెలిపారు. ఈ కార్యక్రమంలో సర్పంచులు మలిగిరెడ్డి చంద్రారెడ్డి, గుండెబోయిన మైవమ్మ నారాయణ, కవిత యాదయ్య, సుధాకర్‌రెడ్డి, నాంపల్లి తహసీల్దార్ దేవాసింగ్, ఆర్‌డబ్ల్యూఎస్ ఏఈ రామచంద్రయ్య, ఏపీఓ ఇర్మియ, ఏపీఎం సత్యనారాయణ, పంచాయతీరాజ్ ఏఈ సతీష్‌రెడ్డి పాల్గొన్నారు.

**నల్గొండ కలెక్టరేట్** : ప్రజా పాలన కార్యక్రమంలో భాగంగా శనివారం నల్లగొండ పట్టణంలోని ఆరు వార్డులలో ప్రజా సభ నిర్వహించారు. పట్టణంలోని 43వ వార్డు నుండి 48 వ వార్డుల లో సభలు నిర్వహించారు.మున్సిపల్ కమిషనర్ కందుకూరి వెంకటేశ్వర్లు వార్డ్ నెం.48 లో నిర్వహించిన ప్రజాసభ కార్యక్రమంలో పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ తో పాటు సంబంధిత వార్డు కౌన్సిలర్లు, వార్డు ఆఫీసర్లు, వార్డ్ ప్రజలు, మున్సిపల్ కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

**శాలిగౌరారం** : శాలిగౌరారం మండల గ్రామ పంచాయతీ పరిధిలో ప్రజా పాలన కార్యక్రమంలో అర్హుల నుండి శనివారం తహసీల్దార్ పాలొసింగ్, ఆర్ఐ నవీన్ దరఖాస్తులను స్వీకరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రజాపాలన కార్యక్రమంలో మహాలక్ష్మి, గృహలక్ష్మి, ఇందిరమ్మ ఇల్లు, రైతు భరోస, చేయూత పథకాలకు సంబంధించి ధరఖాస్తులు స్వీకరిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి విజయ్ కుమార్ , సర్పంచ్ బట్ట హరిత- వీరబాబు , ఎంపిటిసి జోగు సైదమ్మ - శ్రీనివాస్, జిల్లా నాయకులు చింత ధనుంజయ్, వడ్లకొండ పరమేష్, బోలికొండ గణేష్ ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
సూర్యాపేట
ఆదివారం | జనవరి 07. 2023 | www.navatelangana.com


## నృసింహుని గరుడసేవ

**నవతెలంగాణ-మఠంపల్లి**



మట్టపల్లి శ్రీలక్ష్మీనర్సింహాస్వామి గరుడసేవను శనివారం దేవాలయ అర్చకులు ఘనంగా నిర్వహించారు. స్వామివారి నిత్య కల్యాణం అనంతరం గరుడసేవ నిర్వహించారు. ఈకార్యక్రమంలో అద్దేపల్లి లక్ష్మణా చార్యులు, పద్మనాభాచార్యులు, లక్ష్మీనర్సింహా మూర్తి, ఆంజనేయా చార్యులు, కొడవటి గంటి శ్రీనాథశర్మ, మహాదేవశర్మ పాల్గొన్నారు.

## పెండింగ్ స్కాలర్‌షిప్‌లను విడుదల చేయాలి

**నవతెలంగాణ-తిరుమలగిరి**



పెండింగ్‌లో ఉన్న విద్యార్థుల స్కాలర్‌షిప్‌లను వెంటనే విడుదల చేయాలని లెక్చరర్స్ అసోసియేషన్ జిల్లాప్రధానకార్యదర్శి గాదరబోయిన లింగయ్య,తిరుమలగిరి మండల అధ్యక్షుడు సంగెపాక ప్రభాకర్ అన్నారు. ఈ సందర్భంగా వారు శనివారం మాట్లాడుతూ ఈ రాష్ట్రంలో ప్రైవేట్ కాలేజీలు గ్రామీణ ప్రాంతాల్లోనూ, మండల ప్రాంతాల్లోనూ,మినీ అర్బన్ ప్రాంతాలోనూ పూర్తిగా రీయింబర్స్‌మెంట్‌పై ఆధారపడి నడుస్తున్నాయని తెలిపారు.సకాలంలో స్కాలర్‌షిప్‌లు రాక ప్రయివేట్ యాజమాన్యాలు చాలా ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు.

# అయోధ్యలో అన్నదానవితరణలో పాలుపంచుకోవడం పూర్వజన్మ సుకృతం

- రైస్‌మిల్లర్స్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు ఇమ్మడి సోమనర్సయ్య
- అన్నదానానికి భారీ విరాళం
- 200 క్వింటాళ్ల బియ్యం (రూ.10 లక్షలు) అందజేత

**నవతెలంగాణ-సూర్యాపేట**



అయోధ్య రామయ్య సన్నిధిలో నిర్వహిస్తున్న అన్న ప్రసాద వితరణలో తాను భాగస్వామ్యం కావడం తన పూర్వజన్మ సుకృతమని రైస్‌మిల్లర్స్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు ఇమ్మడి సోమనర్సయ్య అన్నారు.శనివారం తన నివాసంలో 200 క్వింటాళ్ల బియ్యాన్ని (సుమారు పది లక్షల రూపాయలు విరాళం) అమర్నాథ్ అన్నదాన సేవా సమితికి అందజేసిన అనంతరం ఆయన మాట్లాడారు.అయోధ్యలోని రామయ్య ప్రతిష్ట మహోత్సవం దగ్గర పడుతున్న సందర్భంగా అయోధ్యలో అన్నదాన కార్యక్రమం నిర్వహించేందుకు తన వంతుగా సహాయ సహకారం అందించడం ఆనందంగా ఉందన్నారు.దేశవ్యాప్తంగా కొన్ని కోట్ల మంది ఈ ప్రతిష్ఠా కార్యక్రమంలో పాల్గొంటున్నారని తెలిపారు. వారికి అన్నదానం నిర్వహించడం అభినందనీయమని కొనియాడారు.అందులో తాను సైతం పాలుపంచుకోవడం పూర్వజన్మ సుకృతమన్నారు.ఈ సందర్భంగా సేవా సమితి వారు సోమనర్సయ్యను శాలువాతో సత్కరించారు.ఈ కార్యక్రమంలో అమర్నాథ్ సేవా సమితి వ్యవస్థాపక చైర్మెన్ చికోటి మధుసూదన్, నిర్వాహకులు నల్ల చంద్రం, కాశం విశ్వనాథ్ తదితరులు పాల్గొన్నారు.

## మెరుగైన ఆరోగ్యానికి ఐశ్వర్య బ్రాండ్ రైస్ దోహదం

- ఎమ్మెల్యే ఉత్తమ్ పద్మావతిరెడ్డి

**నవతెలంగాణ-కోదాడరూరల్**



మెరుగైన ఆరోగ్యానికి ఐశ్వర్య బ్రాండ్ దంపుడు బియ్యం ఆరోగ్యానికి ఎంతో మేలు చేస్తుందని ఎమ్మెల్యే ఉత్తమ్ పద్మావతిరెడ్డి, మాజీ ఎమ్మెల్యే వేనేపల్లి చందర్‌రావు అన్నారు. శనివారం పట్టణంలోని సూర్యాపేట రోడ్డు కరూర్ వైశ్యా బ్యాంక్ ఎదురుగా ఏర్పాటుచేసిన మేఘన ఏజెన్సీస్ వారి ఐశ్వర్య బ్రాండ్ రైస్ స్టోర్‌ను వారు ప్రారంభించి మాట్లాడారు.మారుతున్న జీవనశైలికి అనుగుణంగా తినే ఆహారంలో ప్రతి ఒక్కరూ ఆరోగ్యానికి తగిన ప్రాధాన్యత ఇవ్వాలన్నారు. దంపుడు బియ్యం తినడంతో కొలెస్ట్రాల్, డయాబెటిస్ నియంత్రణలో ఉంటాయన్నారు.దంపుడు బియ్యంలో ఫైబర్ ఎక్కువగా ఉండడం వలన శరీరానికి తగిన పోషకాహారాలు లభిస్తాయని తెలిపారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యేను స్టోర్ నిర్వాహకులు నాగరాణి, సీతారామ్మూర్తి ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఐశ్వర్య ఫుడ్స్ మేనేజింగ్ డైరెక్టర్ మోహనకృష్ణ, జనరల్ మేనేజర్ లక్ష్మీ శ్రీనివాస్,మాజీ సర్పంచ్ పారా సీతయ్య, ఓరుగంటి ప్రభాకర్,చందా నిర్మల,వెంపటి మధుసూదన్, పైడిమర్రి సత్తిబాబు,బాల్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ప్రజాపరిపాలన డ్యూటీ సిబ్బందికి మున్సిపల్‌కమిషనర్ అభినందనలు

**నవతెలంగాణ-హుజూర్‌నగర్**



పట్టణంలోని 28 వార్డులలో సమస్యలు తలెత్తకుండా దరఖాస్తుల భర్తీలో ప్రజలకు తెలియని విషయాలను వివరిస్తూ ప్రజా పరిపాలన దరఖాస్తుల స్వీకరించిన మున్సిపల్ వివిధ శాఖల సిబ్బందిని కమిషనర్ శ్రీనివాసరెడ్డి శనివారం అభినందించారు.28 వార్డులలో కూడా ఎటువంటి సమస్యలు తలెత్తకుండా అధికారులతో సమన్వయం చేసుకుంటూ సిబ్బంది పనిచేశారన్నారు. ఈ సందర్భంగా 14వ వార్డులో కోలపూడి యోహాన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన సిబ్బంది సన్మాన కార్యక్రమంలో పాల్గొని 14వ వార్డ్ ఆఫీసర్ చంద్రకళ,అంగన్‌వాడీ టీచర్ రేణుక,ఆశావర్కర్ బి.సంధ్య, ఆర్పీ నళినిలను ఆయన సన్మానించారు.ఈ కార్యక్రమంలో 14వ వార్డు కౌన్సిలర్ ఇందిరాల త్రివేణి వెంకటేష్ ,దుగ్గి సైదులు, మామిడి అశోక్, పెద్దారపు రామకృష్ణ,కోలపూడి కాంతయ్య ,లక్ష్మణాచారి, అబ్రహం, లచ్చిమల్ల సైదులు, సోమగాని కృష్ణ,నగేష్ ,నాగబ్రహ్మాచారి, రాజు, శ్రీను పాల్గొన్నారు.

## వారాల లెక్క డబ్బులు కట్టించుకొని పరారీ

- మండలవ్యాప్తంగా అధిక సంఖ్యలో మహిళలే బాధితులు

**నవతెలంగాణ-కోదాడరూరల్**

మహిళలకు తక్కువ డబ్బులకు ఎక్కువ బహుమతులు వస్తాయని నమ్మబలికి, వారి చేత ప్రతి వారం డబ్బులు కట్టించుకుని చివరకు కనిపించకుండా కూడా ఇంతేన సంఘటన ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. వివరాల్లో కెళితే అనంతగిరి మండలం వాయిల సింగారం గ్రామంలో కొన్ని నెలల కింద ఓ వ్యక్తి గ్రామంలోని మహిళలతో నేను శ్రీ శరణ్య ఈజీ ఇన్స్టాల్మెంట్ ఆఫీస్ నుండి వచ్చానని ప్రతివారం కొంతనగదు కట్టుకోవాలని, ప్రతి వారంలో గురువారం లక్కీ డ్రా తీస్తామని నమ్మ బలికించాడు. మొదటగా కొన్ని వారాలు లక్కీ డ్రా తీశారు. ఎక్కువ మహిళలను ఆకర్షించేందుకు లక్కీడ్రాలో చిన్న చిన్న బహుమతులను మహిళలకు అందించాడు. దీంతో పూర్తిస్థాయిలో మహిళలు నమ్మి అధిక సంఖ్యలో చెరి ప్రతివారం అతనికి డబ్బులు చెల్లించారు సుమారుగా 70 నుండి 80 వేల వరకు కట్టినట్లుగా సమాచారం. దీంతో ఇదే అదునుగా ఆ వ్యక్తి ఇతర గ్రామాలలో కూడా భారీగా మహిళలను చేర్చుకున్నారు. దీంతో పలు గ్రామాలలో మహిళలు లక్షలో అతనకు వారాల లెక్క కట్టినట్లుగా సమాచారం.. కొన్ని రోజులుగా ఆ వ్యక్తి రాకపోవడం ఫోన్ చేసిన స్పందించకపోవడంతో మోసపోయామని మహిళలు గమనించారు. స్థానిక పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు.



## న్యూ విజన్ పాఠశాలలో ఫైర్‌లెస్ వంటకాలు

**నవతెలంగాణ-కోదాడరూరల్**

నిప్పు లేకుండా వండిన ఆహార పదార్థల్లో ఉండే పోషకాలపై విద్యార్థులకు అవగాహన కల్పించేందుకు తమ పాఠశాలలో ఫైర్‌లెస్ వంటకాల కార్యక్రమాన్ని నిర్వహించినట్లు ఆపాఠశాల డైరెక్టర్ కార్తీక్ రాజా తెలిపారు. శనివారం న్యూవిజన్ పాఠశాలలో ఒకటి నుండి 5వ తరగతి విద్యార్థులచే వివిధ రకాల ఆహార పదార్థాలను స్వయంగా తయారు చేయించారు.ఆకలి సమస్య,ఇందన శక్తిని పొదుపు చేయడం ప్రపంచవ్యాప్తంగా ఆహారాన్ని ఎలా వృథా చేస్తున్నారో తెలపడంతో పాటు జంక్‌ఫుడ్‌కి దూరంగా ఉండి పోషకా అహారం ప్రాధాన్యతను ఈ కార్యక్రమం ద్వారా విద్యార్థులకు అవగాహన కల్పించామన్నారు.ఈ కార్యక్రమంలో విద్యార్థులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## నేటి విద్యార్థులే భావిభారత పౌరులు: డీఎస్పీ

**నవతెలంగాణ-కోదాడరూరల్**

నేటి విద్యార్థులే భావి భారత పౌరులని డీఎస్పీ ప్రకాష్ అన్నారు.శనివారం పట్టణంలోని ఎన్‌ఆర్‌ఎస్ జూనియర్ కళాశాలలో గత నెల 17వ తేదీన ఏఐఎస్ఎఫ్, ఏఐవైఎఫ్ ల ఆధ్వర్యంలో నిర్వహించిన నియోజకవర్గ పదవ తరగతి విద్యార్థుల టాలెంట్ టెస్ట్ విజేతలకు బహుమతులు అందజేసి మాట్లాడారు. విద్యార్థులు కష్టపడి చదివి భవిష్యత్‌లో జీవితంలో మంచిగా స్థిరపడి ఉన్నత స్థాయికి ఎదగాలని ఆకాంక్షించారు.తల్లిదండ్రులకు చదువు నేర్పిన గురువులకు దేశానికి మంచిపేరు ప్రతిష్టలు తీసుకురావాలని సూచించారు. నేటి యువత చెడు వ్యసనాలకు దూరంగా ఉండి మంచి మార్గంలో ప్రయాణించాలన్నారు.అనంతరం ప్రథమ బహుమతి - పి జయదీప్‌రెడ్డి (శ్రీ స్కూల్),ద్వితీయ ౦యరగాని పవన్ (తేజ టాలెంట్),తృతీయ -పత్తిపాటి కీర్తి (శ్రీ వైష్ణవి కాన్సెప్ట్) ,చతుర్ధ- కీర్తి భవ్య (శ్రీ గ్లోబస్ హై స్కూల్),పంచమ- షేక్ అమీన్ (సైదయ్య కాన్సెప్ట్),కన్సోలేషన్ బహుమతులు టి.సాయివర్షిత (జెడ్ పి హెచ్ ఎస్ పాలే అన్నారం),జి విజయలక్ష్మి (జెడ్‌పీహెచ్ ఎస్ కొమరబండ) లకు బహుమతులు అందజేశారు .ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి మేకల శ్రీనివాసరావు, నిర్వాహకులు ఏఐవైఎఫ్ రాష్ట్ర సహాయ కార్యదర్శి చేపూరి కొండలు, ఏఐఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి నరేష్,ఎన్ఆర్ ఎస్ కళాశాల కరస్పాండెంట్ వై.నాగేశ్వరరావు, ప్రిన్సిపాల్ వేణుగోపాల్, బాణాల నాగరాజు, మామిడి రామారావు, పింద్రాతి హనుమంతరావు, సిరాపరపు శ్రీనివాసరావు ,అనంతల రాము తదితరులు పాల్గొన్నారు.

## ఆరు గ్యారెంటీ పథకాలను సద్వినియోగం చేసుకోవాలి

**నవతెలంగాణ-కోదాడరూరల్**



ఆరు గ్యారంటీ పథకాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని జిల్లా పరిషత్ సాంఘిక సంక్షేమ స్థాయి సంఘాల చైర్‌పర్సన్, జెడ్పీటీసీ బాణాలకవిత నాగరాజ్ కోరారు.శనివారం నడిగూడెం మండలం కాగిత రామ చంద్రపురం గ్రామంలో ప్రజాపాలన దరఖాస్తు ప్రక్రియను పరిశీలించి ఆమె మాట్లాడారు.అర్హులైన ప్రతి ఒక్కరికి 6 గ్యారంటీ పథకాలు లబ్ది చేకూరుతాయని తెలిపారు.ఈ పథకాలను ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసు కోవాలని కోరారు.ఈ కార్యక్రమంలో రామ చంద్రాపురం మాజీ సర్పంచ్ నాగిరెడ్డి లింగారెడ్డి, నీలకంఠ వెంకటేశ్వర్లు నీలకంఠ ఉపేందర్, కార్యదర్శి మల్లారెడ్డి పాల్గొన్నారు.

## 'ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకోవాలి'

**నవతెలంగాణ-చివ్వెంల**



ప్రభుత్వ పథకాలను ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని ఎంపీపీ ధరావత్ కుమారిబాబునాయక్ అన్నారు. శనివారం మండలంలో స్పెషల్ ఆఫీసర్ జగదీశ్వర్‌రెడ్డి టీం ఆధ్వర్యంలో సూర్యానాయక్‌తండాలో ప్రజాపాలన గ్రామసభ నిర్వహించి స్థానిక ప్రజల నుంచి దరఖాస్తులను స్వీకరించారు. స్పెషల్ ఆఫీసర్ శ్రీనివాసరావు టీం ఆధ్వర్యంలో పాచ్యనాయక్ తండా, బాద్యతండాలో ప్రజా పాలన గ్రామసభ నిర్వహించారు. ఆయా కార్యక్రమాల్లో తహసీల్దార్ రంగారావు, ఎంపీడీఓ లక్ష్మీ, మండల వ్యవసాయ అధికారి ఆశాకుమారి, వెటర్నరీ డాక్టర్ సంతోష్ డిప్యూటీ తహసీల్దార్ ఝాన్సీ, ఎంపీఓ గోపి, సర్పంచులు రాజు, రవి, బానోత్ కాంతి, కాంగ్రెస్ మండల అధ్యక్షులు ధరావత్ వీరన్ననాయక్, లాలు నాయక్, గూగుల్‌నాగేశ్వరరావు, పంచాయతీ కార్యదర్శులు అరవింద్, నారాయణ, మధు, మాధవి పాల్గొన్నారు.

## శీతాకాల వ్యాధుల పట్ల విద్యార్థులు అప్రమత్తంగా ఉండాలి

**నవతెలంగాణ-నేరేడుచర్ల**

జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నేరేడుచర్ల నందు విద్యార్థిని విద్యార్థులకు ఆర్‌బీఎస్‌కె ఆధ్వర్యంలో వైద్య పరీక్షలు నిర్వహించి,అవసరమైన విద్యార్థిని విద్యార్థులకు మందులు పంపిణీ చేశారు.ఆర్‌బీఎస్‌కే మెడికల్ ఆఫీసర్ ఎస్‌కే ఆరిఫ్ మాట్లాడుతూ శీతాకాలంనందు ప్రబలు వ్యాధుల పట్ల విద్యార్థిని విద్యార్థులు అప్రమత్తంగా ఉండాలన్నారు. ఈకాలంలో వ్యాపించువ్యాధులపై అవగాహన కల్పించి అవసరమైన విద్యార్థిని విద్యార్థులకు మందులు పంపిణీ చేశారు.ప్రధానోపాధ్యాయులు బట్టు మధు మాట్లాడుతూ ఆర్.బి.ఎస్.కె వైద్యాధికారులు అందించు సూచనలు సలహాలు తు. చ తప్పకుండా పాటిస్తూ విద్యార్థిని విద్యార్థులు తమ అనారోగ్య పరిస్థితులు ఏమైనా ఉంటే వెంటనే తెలియజేస్తూ ఇట్టి కార్యక్రమాలను సద్వినియోగం చేసుకోవాలన్నారు.ఈ కార్యక్రమంలో ఆర్‌బీఎస్‌కే ఫార్మాసిస్టు వి.నాగరాజు, ఏఎన్ఎం వరలక్ష్మి, ఉపాధ్యాయులు వై.నర్సకుమారి, ఎం.సైదులు,ఆర్.శౌరి,కె.వెంకటేశ్వరరావు, ఏ. అన్నపూర్ణ,పీడీ రవి,కృష్ణప్రసాద్, కల్పన, కె.శ్రీనివాస్‌రెడ్డి, శ్రీనివాసరావు,లాల్‌సాహెబ్,విజయలక్ష్మి,సరస్వతి పాల్గొన్నారు.

## మారగాని జయమ్మ మృతి పట్ల సంతాపం

**నవతెలంగాణ-నూతనకల్**



మండలకేంద్రానికి చెందిన నాగార్జున ఉన్నతపాఠశాల కరస్పాండెంట్ మారగాని వెంకన్న మాతృమూర్తి మారగాని జయమ్మ(65) అనారోగ్యంతో శనివారం మృతి చెందింది.మృతురాలికి ఒక కుమారుడు, ముగ్గురు కుమార్తెలు ఉన్నారు.మృతురాలి మృతదేహంపై పుష్పగుచ్ఛం ఉంచి ఘననివాళులర్పించి ప్రజా ప్రతినిధులు పార్టీల నాయకులు సంతాపం తెలిపే కుటుంబసభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు.సంతాపం తెలిపిన వారిలో ఎంపీపీ భూరెడ్డి కళావతి సంజీవరెడ్డి,సర్పంచ్ కరుణశ్రీగిరిధర్‌రెడ్డి, ఎంపీటీసీ పన్నాల రమా మల్లారెడ్డి, వివిధ పార్టీల నాయకులు మహేశ్వరం చంద్రకళ, బొడ్డుపల్లి అంజయ్య, దేవిరెడ్డి నర్సిరెడ్డి,సుర్కంటి చంద్రారెడ్డి, సాగర్,కోటిరెడ్డి, యాదగిరి, కట్ల మల్లారెడ్డి,మహేష్, శ్రీకాంత్, తదితరులు ఉన్నారు.

## డ్రైవర్లకు వ్యతిరేకంగా చేసిన చట్టాలను రద్దు చేయాలి

**నవతెలంగాణ-కోదాడరూరల్**

కేంద్రంలో ఉన్న నరేంద్రమోడీ ప్రభుత్వం రవాణా రంగంలో పనిచేస్తున్న డ్రైవర్ల పాలిట శాపంగా తీసుకువచ్చిన హిట్ అండ్‌రన్ చట్టాన్ని తీవ్రంగా వ్యతిరేకిస్తున్నట్టు యువజన కాంగ్రెస్ జిల్లా ఉపాధ్యక్షులు భూక్యా రవినాయక్ తెలిపారు. చట్టాలను వ్యతిరేకిస్తూ శనివారం పట్టణంలోని బాలాజీ నగర్ లో కోదాడ, హుజూర్‌నగర్ జాతీయ రహదారిపై డ్రైవర్లతో కలిసి ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నూతనంగా తీసుకువచ్చిన చట్టాలతో డ్రైవర్లు అనుకోకుండా ఏదైనా ప్రమాదం జరిపితే 10 ఏళ్ల జైలు శిక్షతోపాటు, ఏడు లక్షల రూపాయలు జరిమానా చెల్లించే విధంగా తీసుకొచ్చిన చట్టాన్ని రద్దు చేయాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో పెద్ద ఎత్తున ఆందోళనలు నిర్వహిస్తా మన్నారు. ఈ ధర్నా కార్యక్రమంలో ఎల్‌హెచ్‌పీఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు రాజునాయక్, బానోతు శివలాల్, డ్రైవర్లు భూక్యా శ్రీనునాయక్, భూక్యా నాగేశ్వర్ రావు, భూక్యా చంద్రశేఖర్, ధరావత్ సైదులు,సతీష్,మురళి, రాహుల్,గోపి తదితులు పాల్గొన్నారు.



## పూజలు

**నవతెలంగాణ-మోతె**

మండలపరిధిలోని తుమ్మలపల్లి గ్రామంలో శనివారం శ్రీ రామాంజనేయ దేవాలయ ప్రారంభోత్సవంలో పాల్గొని స్థానిక ఎమ్మెల్యే ఉతమ్‌పద్మావతి పూజలు నిర్వహించారు ఈ కార్యక్రమంలో సర్పంచ్ వాసంశెట్టి రమేశ్, కాంగ్రెస్ మండల అధ్యక్షుడు కీసర సంతోష్‌రెడ్డి ,జెడ్పీటీసీ పందిళ్ళపల్లి పుల్లారావు, కిసాన్ సెల్ రాష్ట్ర కోఆర్డినేటర్ ముదిరెడ్డి మధుసూదన్‌రెడ్డి,నందిగామ కృష్ణారెడ్డి,మాజీ ఎంపీటీసీ పులి ఈదయ్య, కాంగ్రెస్‌నాయకురాలు అరుణమ్మ, మాజీ సర్పంచి శేఖర్, కిషన్ పాల్గొన్నారు.

## భక్తిశ్రద్ధలతో పూజా కార్యక్రమాలు

**నవతెలంగాణ-హుజూర్‌నగర్**

ధనుర్మాస ఉత్సవాల్లో భాగంగా పట్టణంలోని సీతారామచంద్ర వేణుగోపాల స్వామి దేవాలయంలో శనివారం లక్ష కుంకుమ అర్చన కార్యక్రమం సంప్రదాయబద్ధంగా భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. ఆలయంలో గోదా దేవి మూలవరులకు పంచామృతాలతో అభిషేకం చేశారు.ఈ కార్యక్రమంలో భాగవత భక్తమండలి సభ్యులు భారతమ్మ, వంకాయల పద్మ ,చీదెళ్ళ గోపాల్‌రావు,సుశీల, ఆలయఅర్చకులు పాల్గొన్నారు.

## వివిధ శుభకార్యాలకు హాజరైన మాజీ ఎమ్మెల్యే

**నవతెలంగాణ-హుజూర్‌నగర్**

హుజూర్‌నగర్ నియోజకవర్గం పరిధిలో వివిధ మండలాల్లో జరిగిన శుభకార్యాలకు శనివారం మాజీ ఎమ్మెల్యే శానంపూడి సైదిరెడ్డి హాజరయ్యారు పట్టణంలోని లక్ష్మీనరసింహ ఫంక్షన్‌హాల్‌లో జరిగిన వివాహ వేడుకలకు హాజరై వధూవరులను ఆశీర్వదించారు.అదేవిధంగా కొత్తతండాలో జరిగిన నాగేశ్వరరావు కల్పన లాలీతండాలో జరిగిన వెంకీ నాయక సంధ్య వివాహ వేడుకల్లో పాల్గొన్నారు.మేళ్లచెరువులో పల్లె వెంకట్‌రెడ్డి నూతన గృహ ప్రవేశ కార్యక్రమంలో పాల్గొన్నారు.ఆయన వెంట పార్టీ కార్యకర్తలు నాయకులు ఉన్నారు.

## అక్రమ వెంచర్లపై చర్యలు తీసుకోవాలి

**నవతెలంగాణ-ఆత్మకూర్‌ఎస్**

మండలపరిధిలోని పాతర్లపాడు క్రాస్‌రోడ్ వద్ద అక్రమంగా అనుమతులు లేకుండా వెలిసిన వెంచర్‌పై చర్యలు తీసుకోవాలని యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు,ఆర్ఎంపీల రాజు డిమాండ్ చేశారు.శనివారం అక్రమవెంచర్లపై మండల రెవెన్యూ,మండల పరిషత్ కార్యాలయాలలో వినతిపత్రం అందజేశారు.అనంతరం విలేకరలతో మాట్లాడారు.కొంతమంది రియల్ ఎస్టేట్ వ్యాపారులు ఇష్టానుసారంగా అనుమతులు లేకుండా వెంచర్లు చేసి గ్రామ పంచాయతీలకు కేటాయి ల్సిన భూములను కేటాయించకుండా అమ్ముకుంటున్నారని వారిపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. వెంచర్ల అభివృద్ధి పేరుతో భారీ టిప్పర్లతో మట్టి తరలిస్తుండగా రోడ్లు పాడవుతున్నాయని తెలిపారు.అనుమతులు లేనివెంచర్లపై వెంటనే చర్యలు తీసుకోవాలని, లేనిచో యూత్ కాంగ్రెస్ ఆధ్వర్యంలో ఆందోళన చేపడతామని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో చంటిబాబు, మహేష్, ఉపేందర్, శంకర్, అరుణ్ తదితరులు పాల్గొన్నారు.

# 'డబుల్' ఇళ్లకు మోక్షం కలిగేనా?

- ఇళ్ల కోసం గంపెడాశతో ఎదురు చూస్తున్న పేదలు

**నవతెలంగాణ-చివ్వెంల**

**ఇళ్ల పంపిణీ జరిగేనా ?**

మండలంలోని మోదిన్‌పురం గ్రామంలో 50 డబుల్ బెడ్ రూం ఇళ్లను బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో నిర్మించారు.వీటి నిర్మాణం పూర్తయి ఏండ్లు గడుస్తున్నా ఇంకా అర్హులైన పేదలకు డబుల్ బెడ్ రూమ్ ఇళ్ల కేటాయింపు జరగలేదు. ప్రభుత్వం గ్రామస్తుల నుంచి దరఖాస్తులు స్వీకరించడం జరిగింది.తప్ప పేదలకు ఇండ్ల పట్టాల మంజూరు ఇచ్చిన పాపాన పోలేదు. గ్రామస్తులు దరఖాస్తులు చేసుకొని నెలలు గడిచినా లబ్ధిదారుల ఎంపిక ప్రక్రియ జరగలేదు.బీఆర్ఎస్ ప్రభుత్వాన్ని కాదని తెలంగాణ రాష్ట్ర ప్రజలు కాంగ్రెస్‌కు ఇటీవల జరిగిన శాసనసభ ఎన్నికల్లో పట్టం కట్టారు. దీంతో రాష్ట్రంలో కొత్త ప్రభుత్వం కొలువు దీరింది.రాష్ట్ర ముఖ్యమంత్రిగా రేవంత్‌రెడ్డి బాధ్యతలు స్వీకరించడంతో బీఆర్ఎస్ ప్రభుత్వంలో డబుల్ బెడ్ రూం ఇళ్ల కోసం దరఖాస్తులు స్వీకరించి పంపిణీ చేయకపోవడంతో కాంగ్రెస్ ప్రభుత్వం అయినా నిర్మాణం పూర్తయిన డబుల్ బెడ్ రూం ఇళ్లను కేటాయించాలని గ్రామస్తులు గంపెడాశతో ఎదురుచూస్తున్నారు.ఈవిషయమై 'నవతెలంగాణ' కలెక్టర్ వెంకట్రావును ఫోన్‌లో సంప్రదించగా ఫోన్ నెట్‌వర్క్ పరిధిలో లేదు.



తెలంగాణ ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన పథకాలలో డబుల్ బెడ్ రూం ఇళ్ల నిర్మాణం ఎంతో ప్రాధాన్యత ఉంది.గత పాలకుల నిర్లక్ష్యం మూలంగా ఇది క్షేత్రస్థాయిలో ఆశించిన ఫలితాలు సాధించకపోగా అభాసుపాలు అయిందని పలువురు ఆరోపిస్తున్నారు.ఏండ్లు గడిచినా ఆశించిన మేర లబ్ధిదారులకు ఇళ్ల కేటాయింపు జరగకపోవడంతో ప్రజల్లో తీవ్ర అసంతృప్తి నెలకొంది.మండలానికి ఒకటి,రెండు గ్రామాల్లో డబుల్ బెడ్ రూం ఇళ్లు నిర్మించినప్పటికీ ఈ పథకం ఆశించిన స్థాయిలో విజయం సాధించలేదనే విమర్శలు వస్తున్నాయి. కొన్నిచోట్ల నిర్మాణం పూర్తయినా లబ్ధిదారుల ఎంపిక ప్రక్రియ అధికారులకు తలనొప్పిగా మారి పంపిణీ జరగలేదు. ఇళ్ల నిర్మాణం పూర్తయి ఏండ్లు గడుస్తున్నా లబ్ధిదారుల ఎంపిక పూర్తి కాక డబుల్ బెడ్ రూం ఇళ్లు నిరుపయోగంగా ఉండడంతో శిథిలావస్థకు చేరుకుంటున్నాయి.



### ఇళ్ల పంపిణీ వెంటనే ప్రారంభించాలి

**తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి మట్టిపల్లి సైదులు**

చివ్వెంల మండలం మోదిన్‌పురం గ్రామంలో పేదల ప్రజల కోసం 50 డబుల్ బెడ్ రూం ఇళ్లు నిర్మించి ఏండ్లు గడుస్తున్నా నేటికీ లబ్దిదారులను ఎంపిక చేసి ప్రారంభించలేదు.ఇళ్లు లేని నిరుపేద వ్యవసాయ కార్మికులుతీవ్ర ఇబ్బందులు పడుతున్నారు.గత పాలకులకు చిత్తశుద్ధి లేకపోవడంతో లబ్దిదారుల్ని గుర్తించి ఇళ్లు ప్రారంభించకపోవడంతో ప్రభుత్వం నిర్మించిన ఇళ్లు రోజురోజుకు శిథిలావస్థకు చేరుకుంటున్నాయి.కొత్త ప్రభుత్వమైనా చొరవ తీసుకొని అర్హులైన పేదలకు డబుల్‌బెడ్రూం ఇళ్లు ఇవ్వాలి.

## సీపీఎస్‌ను రద్దు చేయాలి

**నవతెలంగాణ-ఆత్మకూర్‌ఎస్**



పెండింగ్‌లో ఉన్న ఉపాధ్యాయుల మూడు డీఏలను వెంటనే విడుదల చేయాలని టీపీటీఎఫ్ జిల్లా అధ్యక్షులు పేరం ముత్తయ్య డిమాండ్ చేశారు.శనివారం అత్మకూరు మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ పాఠశాల ఆవరణలో టీపీటీఎఫ్ డైరీ,క్యాలెండర్‌ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సీపీఎస్‌ను రద్దు చేసి పాత పెన్షన్ విధానాన్ని కొనసాగించాలని కోరారు. ఉపాధ్యాయుల బదిలీలు పదోన్నతులను వెంటనే చేపట్టాలని తెలిపారు. పాఠశాలలో స్కావెంజర్లు ఏర్పాటు చేసి సమస్యలను పరిష్కరించాలని కోరారు.ఈ కార్యక్రమంలో కాంప్లెక్స్ హెడ్మాస్టర్ శంకర్‌నాయక్, రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు సుభాని,జిల్లా ఉపాధ్యక్షులు మల్లారెడ్డి,మండల అధ్యక్షులు మందాటి అశోక్, ప్రధాన కార్యదర్శి జిల్లా జానయ్య, జిల్లా కౌన్సిల్ సభ్యులు మంచాల శ్యాంకుమార్, రవికుమార్, వడ్లకొండ యాదగిరి తదితరులు పాల్గొన్నారు.

## టెలికం అడ్వయిజరీ కమిటీ మెంబర్‌గా వెంకట్‌రెడ్డి



**నవతెలంగాణ-సూర్యాపేట**

ఉమ్మడి నల్లగొండ జిల్లా టెలికం అడ్వైజర్ కమిటీ మెంబర్‌గా జిల్లాకేంద్రానికి చెందిన భారతీయ జనతా సీనియర్ నాయకులు గజ్జల వెంకటరెడ్డి నియమితులయ్యారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 30 సంవత్సరాలుగా పార్టీలో వివిధ బాధ్యతలు స్వీకరించి అనేక సేవలందిస్తూ పార్టీ పటిష్టతకు, అభివృద్ధికి కృషి చేసినందుకుగాను తనకు లభించిన గౌరవంగా భావిస్తున్నట్టు తెలిపారు.తన నియామకానికి సహకరించిన పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షులు సంకినేని వెంకటేశ్వర్‌రావుకు కృతజ్ఞతలు తెలిపారు.ఈ సందర్భంగా ఆయనకు పలువురు శుభాకాంక్షలు తెలియజేశారు.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
యాదాద్రి భువనగిరి
ఆదివారం | జనవరి 07. 2024 | www.navatelangana.com

## 9,10 తేదీల్లో జరిగే సీపీఐ(ఎం) జిల్లా రాజకీయ శిక్షణా తరగతులు



**నవతెలంగాణ-వలిగొండ**

ఈనెల 9,10 తేదీల్లో రెవిన్యూ డివిజన్ కేంద్రమైన చౌటుప్పల్ పట్టణంలో జరిగే సిపిఎం రాజకీయ శిక్షణా తరగతులను జయప్రదం చేయాలని సీపీఐ(ఎం) మండల కార్యదర్శి సిర్పంగి స్వామి కోరారు. శనివారం మండల కేంద్రంలో రాజకీయ శిక్షణ తరగతుల కరపత్రాలను విడుదల చేసిన అనంతరం ఆయన మాట్లాడుతూ ఈ శిక్షణా తరగతుల్లో అసెంబ్లీ ఎన్నికల సమీక్ష ,భవిష్యతు కర్తవ్యాలను రూపొందించనున్నట్టు తెలిపారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ జిల్లా నాయకులు మామిడి వెంకట్ రెడ్డి, సిపిఎం మండల కార్యదర్శి వర్గ సభ్యులు మెరుగు వెంకటేశం, కలుకూరి రామచందర్, మండల కమిటీ సభ్యులు కందడి సత్తిరెడ్డి, పట్టణ కార్యదర్శి గర్దాసు నరసింహ,మాజీ కార్యదర్శి మురారిశెట్టి కృష్ణమూర్తి, నాయకులు దండం నర్సిరెడ్డి,వడ్డెమాని రవి, పోలేపల్లి పెద్ద స్వామి, పాల్గొన్నారు.

## ఉచిత జిరాక్స్ సెంటర్‌ను ప్రారంభించిన బీర్ల ఐలయ్య



**నవతెలంగాణ-రాజాపేట**

రాజాపేట మండలంలోని పుట్టగూడెం గ్రామంలో ఉచిత జిరాక్స్ సెంటర్ ను శనివారం ఆలేరు ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్యప్రారంభించారు . యాదాద్రి భువనగిరి జిల్లా ఎస్టీ సెల్ అధ్యక్షులు మూడవత్ రాంజీనాయక్ చౌహాన్ తన సొంత ఖర్చుతో పుట్టగూడెం తండా వాసులకు ప్రభుత్వ సంక్షేమ పథకాలకు సంబంధించిన జిరాక్స్ ఫ్రీగా తీస్తానని దేశంతో ఏర్పాటు చేశామన్నారు. ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య సేవలో నా అడుగు ప్రజాసేవే ముఖ్యమని తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు ఎక్స్ మార్కెట్ కమిటీ డైరెక్టర్ విఠల్ నాయక్, మండల పార్టీ అధ్యక్షులు మహేందర్ గౌడ్, కిసాన్ సెల్ రాష్ట్ర కార్యదర్శి బుడిగే పెంటయ్య, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ కాలే సుమలత , సురేందర్ రెడ్డి, బల్ల యాదేశ్, మన్యా నాయక్ , సర్పంచ్ దేవి రాములు నాయక్ , రవీందర్ నాయక్ పాల్గొన్నారు.

## పెండింగ్ మెస్ బిల్లులను విడుదల చేయాలి:ఎస్ఎఫ్ఐ



**నవతెలంగాణ-భువనగిరిరూరల్**

రాష్ట్రంలో ఉన్న సోషల్ వెల్ఫేర్, బీసీ వెల్ఫేర్, మైనార్టీ వెల్ఫేర్ ట్రైబల్ వెల్ఫేర్ వసతి గృహాల్లో ఉన్న పెండింగ్ మెస్ బిల్లులను విడుదల చేయాలని ఎస్ఎఫ్ఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి వనం రాజు అన్నారు. శనివారం జిల్లా కలెక్టరేట్ లో మెస్ బిల్లులను విడుదల చేయాలని కోరుతూ ఎస్ఎఫ్ఐ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో జిల్లా అదనపు కలెక్టర్ ఏ భాస్కరరావుకు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సంక్షేమ రంగంలో మెస్ బిల్లులు రూ.5,485 కోట్ల పెండింగ్లో ఉన్నాయని వారన్నారు. గత ఐదు నెలలుగా మెస్ బిల్లులు విడుదలగాక వసతి గృహాల్లో చదువుతున్న విద్యార్థులు తీవ్రమైన సమస్యతో ఇబ్బందులు పడుతున్నారని వారన్నారు. జిల్లాలో ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ శాఖల్లో గురుకులాలు, కేజీబీవీలు, ఆశ్రమ పాఠశాలల్లో, జనరల్ ప్రీమెట్రిక్, పోస్ట్ మెట్రిక్ హాస్టళ్ళలో సకాలంలో డైట్ బిల్లులు ఇవ్వని కారణంగా విద్యార్థులకు నిర్దేశించిన మెనూ ప్రకారం భోజనం అందించడానికి ఆటంకంగా మారిందన్నారు. జిల్లాలో సంక్షేమ హాస్టళ్ల అధికారులు అప్పులు తీసుకొచ్చి పెడుతున్నారన్నారు., ఒక్కో వార్డెన్ గత 10 నెలల కాలంలో రూ.10 లక్షలకు పైగా అప్పులు చేసారన్నారు. పెరిగిన ధరలతో టెండర్లు చేతులెత్తేసాయని,నిత్యావసర వస్తువులు సంక్షేమ వసతి గృహాల అధికారులే ప్రైవేటుగా కొనుగోలు చేస్తున్నారని అన్నారు. తద్వారా విద్యార్థుల మెస్‌ఛార్జీలు దుర్వినియోగమయ్యే అవకాశం ఉందన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా సహాయ కార్యదర్శి చింతల శివ పట్టణ అధ్యక్షులు ఈర్ల రాహుల్ పట్టణ నాయకులు ఎండి నేహాల్, నాగారం శివ, ఈర్ల కార్తీక్, రామోజీ రమణ పాల్గొన్నారు.

## నిజాలను నిర్భయంగా రాసేదే నవతెలంగాణ పత్రిక

- భువనగిరి ఎమ్మెల్యే కుంభం
- మాజీ జెడ్పీ చైర్మెన్ కసిరెడ్డి



**నవతెలంగాణ-భువనగిరిరూరల్**

నిజాలను నిర్భయంగా రాసేదే నవతెలంగాణ పత్రిక అని భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి అన్నారు. నవతెలంగాణ పత్రిక బడుగు బలహీన వర్గాల కోసం కృషి చేస్తుందన్నారు. ప్రజాస్వామ్యంలో ప్రజలకు ప్రభుత్వానికి మధ్య వారధిగా పత్రికలు పనిచేస్తాయన్నారు. నవతెలంగాణ పత్రిక ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రజల వద్దకు చేర్చేలా కథనాలు రాయాలని సూచించారు. ప్రజాస్వామ్యంలో ప్రభుత్వాలకు కీలక సూచనలు పత్రికలు చేస్తాయన్నారు. ఈ కార్యక్రమంలో ఉమ్మడి నల్గొండ జిల్లా మాజీ జెడ్పీ చైర్మన్ కసిరెడ్డి నారాయణరెడ్డి, భువనగిరి ఎంపీపీ నరాల నిర్మల వెంకటస్వామి యాదవ్, జడ్పిటిసి సుబ్బురు బీరు మల్లయ్య, వడపర్తి సర్పంచ్ ఎలిమినేటి కృష్ణారెడ్డి, ఎంపీటీసీ ఉడితే శారద ఆంజనేయులు యాదవ్, పీసీసీ డెలిగేట్ నెంబర్ తంగళ్ళపల్లి రవికుమార్, కాంగ్రెస్ పార్టీ మున్సిపల్ ఫ్లోర్ లీడర్ పోత్నక ప్రమోద్ కుమార్, కౌన్సిలర్లు పోత్తం శెట్టి వెంకటేశ్వర్లు, ఈరపాక నరసింహ, సీపీఐ(ఎం) నాయకులు వడపర్తి మాజీ సర్పంచ్ పాండాల మైసయ్య గౌడ్, కాంగ్రెస్ పార్టీ నాయకులు చిన్నం శ్రీనివాస్, ఎడ్ల శ్రీనివాస్, చుక్క స్వామి, ఉప సర్పంచ్ బొబ్బిలి మన్నెమ్మ రాములు యాదవ్, నవతెలంగాణ రిపోర్టర్లు, సిబ్బంది షేక్ ఉస్మాన్ షరీఫ్, పాక జహంగీర్ పాల్గొన్నారు.

## ప్రజా పాలనను సద్వినియోగం చేసుకోవాలి



**నవతెలంగాణ-వలిగొండరూరల్**

ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ప్రజా పాలన కార్యక్రమాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ఎంపిపి నూతి రమేష్ అన్నారు. శుక్రవారం మండలంలోని రెడ్లరేపాక, ఇంచనపల్లి దుప్పల్లి, నరసాపురం గ్రామాలలో ప్రజా పాలన కార్యక్రమం కొనసాగుతుంది. రెడ్లరేపాక లో ఎంపిపి పాల్గొని ప్రజల నుండి దరకాస్తులు స్వీకరించి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన ప్రజా పాలన కార్యక్రమానికి ప్రజలనుండి మంచి స్పందన వస్తుందని, ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన వాగ్దానాలు అమలు చేయడానికి ప్రజల వద్దకే అధికారులను పంపి ఈ కార్యక్రమాన్ని చేపట్టిందని అన్నారు.ఈ కార్యక్రమంలో సర్పంచులు రేపాక అరుంధతి, కొమురెల్లి రమా బాలకృష్ణా రెడ్డి, గదగాని శోభా రాణి వెంకటయ్య, కావటి మత్స్యగిరి, ఎంపిటిసి లు నోముల మల్లేష్ , పలుసం అండాలు నర్సింహా, మండల ప్రత్యేక అధికారి శేఖర్ రెడ్డి, ఎంపిడిఓ గీతా రెడ్డి, తహశీల్దార్ శ్రీనివాస్ రెడ్డి, వ్యవసాయ అధికారి అంజనీదేవి, ఎపిఓ కేదారీశ్వర్,ఆర్ ఐ మనోహర్, కర్ణాకర్ రెడ్డితదితరులు పాల్గొన్నారు.

## ఆటల్లో గెలుపు ఓటములు సహజం

- ప్రొఫెసర్ ఆకుల రవి



**నవతెలంగాణ-చౌటుప్పల్‌రూరల్**

మహాత్మా గాంధీ విశ్వవిద్యాలయ పరిధిలో జరుగుతున్న అంతర్ కళాశాల క్రీడా పోటీలలో భాగంగా డాక్టర్ ఎంఎంఆర్ కాలేజ్ ఆఫ్ ఫిజికల్ ఎడ్యుకేషన్ చౌటుప్పల్ క్రీడా మైదానంలో శనివారం నాల్గవ రోజు జరిగిన క్రికెట్ పోటీలో ఉదయం 9 గంటల సమయంలో యూనివర్సిటీ కాలేజ్ ఆఫ్ కామర్స్ అండ్ బిజినెస్ మేనేజ్మెంట్ వర్సెస్ మహాత్మా గాంధీ యూనివర్సిటీ వర్సెస్ శ్రీ వెంకటేశ్వర డిగ్రీ కాలేజ్ సూర్యాపేట తలపడ్డాయి. ఈ మ్యాచ్ లో యూనివర్సిటీ కాలేజ్ ఆఫ్ కామర్స్ అండ్ బిజినెస్ మేనేజ్మెంట్, మహాత్మా గాంధీ యూనివర్సిటీ ఆరు వికెట్ల తేడాతో గెలుపొందింది. ఈ మ్యాచ్లో అత్యుత్తమ క్రీడా ప్రతిభను ప్రదర్శించి సంజయ్ బౌలింగ్‌లో మూడు వికెట్లు తీసి 32 పరుగులు చేసి మ్యాన్ ఆఫ్ ద మ్యాచ్ గా నిలిచాడు. మధ్యాహ్నం 12.30 గంటల సమయంలో జరిగిన రెండవ మ్యాచ్లో జాగృతి డిగ్రీ కాలేజ్ వర్సెస్ యూనివర్సిటీ కాలేజ్ ఆఫ్ సైన్స్ మహాత్మా గాంధీ యూనివర్సిటీ తలపడ్డాయి.ఈ మ్యాచ్లో యూనివర్సిటీ కాలేజ్ ఆఫ్ సైన్స్ మహాత్మా గాంధీ యూనివర్సిటీ ఎనిమిది వికెట్లు తేడాతో గెలుపొందింది.ఈ మ్యాచ్లో అత్యుత్తమ క్రీడా ప్రతిభను ప్రదర్శించి లోకేష్,బౌలింగ్లో నాలుగు వికెట్లు తీసి మ్యాన్ ఆఫ్ ద మ్యాచ్ గా నిలిచాడు.తదుపరి జరిగిన మూడో మ్యాచ్ రెండున్నర గంటలకు మొదలవగా కె ఆర్ ఆర్ డిగ్రీ కాలేజ్ కోదాడ వర్సెస్ గవర్నమెంట్ డిగ్రీ కాలేజ్ రామన్నపేట తలపడ్డాయి. ఈ మ్యాచ్ లో గవర్నమెంట్ డిగ్రీ కాలేజ్ రామన్నపేట 7 వికెట్ల తేడాతో విజయం పొందింది.ఈ మ్యాచ్లో అఖిల్ మూడు వికెట్లు తీసి మాన్ ఆఫ్ ది మ్యాచ్ గెలుపొందాడు. ఈ సందర్భంగా ఎంజీయూ యూనివర్సిటీ ప్రొఫెసర్ ఆకుల రవి మాట్లాడుతూ క్రీడల్లో గెలుపు గెలుపు ఓటముల నుండి పొందిన అనుభవాన్ని జీవితానికి అన్వయించుకోవాలన్నారు.ఈ కార్యక్రమంలో యూనివర్సిటీ అబ్జర్వర్ డాక్టర్ శ్రీనివాస్ రెడ్డి ,ఆర్గనైజింగ్ సెక్రెటరీ , ఎంఎంఆర్ కాలేజ్ ప్రిన్సిపాల్ డాక్టర్ సంజయ్ కుమార్ సాహు, వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ దిలీప్ కుమార్ ఫ్యాకల్టీ మెంబర్స్ జె.ప్రసాద్ రావు, విజయరాణి పాల్గొన్నారు.

## ప్రజాదరణ పొందిన విప్లవ యోధుడు కట్టా నర్సింహారెడ్డి



**నవతెలంగాణ-ఆలేరుటౌన్**

ప్రజా ఆదరణ పొందిన విప్లవ యోధుడు టంగుటూరు మాజీ సర్పంచ్ కట్టా నరసింహారెడ్డి అని సీపీఐ(ఎం) ఎంఎల్ న్యూడెమోక్రసీ జిల్లా కార్యదర్శి మామిడాల బిక్షపతి అన్నారు. నర్సన్న 35వ వర్ధంతి సభను ఆలేరు మండలం టంగుటూరు గ్రామ కమిటీఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా జెండాను ఆవిష్కరించుకొని కామ్రేడ్ కట్ట నరసన్న విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ రైతు కూలీ సంఘం నాయకుడిగా ఎన్నో ప్రజా పోరాటాల్లో ప్రజల్ని కూడగట్టాడన్నారు. నర్సన్న ప్రజా పోరాటాల్ని చూసి సహించని పీపుల్స్ వార్ గుండాలు కిరాతకంగా హత్య చేశారన్నారు. భౌతికంగా హత్య చేసినా తన ఆశయాలను, సిద్ధాంతాలను ఏమీ చేయలేకపోయారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఏఐకెఎంఎస్. జిల్లా కార్యదర్శి కల్లెపు అడవయ్య, ఆ పార్టీ భువనగిరి డివిజన్ కార్యదర్శి ఇక్కిరి సహదేవ్, ప్రగతిశీల యువజన సంఘం జిల్లా అధ్యక్షులు మారుజోడు సిద్దేశ్వర్, టంగుటూరు గ్రామ సర్పంచ్ కట్ట సమరసింహారెడ్డి, మాజీ సర్పంచ్ కట్టా అరుణ, ఐ.ఎఫ్.టీ.యూ. జిల్లా నాయకులు ఇక్కిరి సిద్దులు , ధరా భాస్కర్, కల్లేపు శంకర్ ,కొత్తపేట వీరమల్లు మారుజోడు కుమార్, ఇక్కిరి సంపత్, ఇక్కిరి మధు, కళ్లెపు నర్సింహులు, వడ్డేపల్లి బాలరాజ్ , నల్ల నర్సింహారావు, భూపల్లె ఉప్పలయ్య, సారయ్య వడ్డేపల్లి భూపాల్, వడ్డేపల్లి సాయి గజ రాజా మధు,న్యూ డెమోక్రసీ నాయకులు పాల్గొన్నారు.

## శ్రీ నవభారత్ కళాశాలలో ట్రెడిషనల్ డే

**నవతెలంగాణ-భువనగిరి**

పట్టణంలోని శ్రీనవభారత్ డిగ్రీ కళాశాలలో ట్రెడిషనల్ డేను కళాశాలలో ఏర్పాటు చేసుకున్నారు. ఈ సందర్భంగా విద్యార్థులు సాంప్రదాయ దుస్తులలో ముస్తాబై కళాశాలలో ఏర్పాటుచేసిన ముగ్గుల పోటీలో భోగిమంటలలో పాల్గొని తమ సంస్కృతి పట్ల వారికి ఉన్న అభిలాషను చాటుకున్నారు. ఈ సందర్భంగా కళాశాల చైర్మన్ డాక్టర్ వి సుకుమార్ పాల్గొని విద్యార్థులకు మన సంస్కృతి, సాంప్రదాయాల విశిష్టతను తెలియజేశారు.గెలుపొందిన విద్యార్థులకు బహుమతులు ప్రదానం చేశారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ చిక్క ప్రభాకర్ గౌడ్, వైస్ ప్రిన్సిపల్ ఎల్లేష్ , అధ్యాపకులు పాల్గొన్నారు.

## 'కాంగ్రెస్ పై బురద జల్లుతున్న బీఆర్ఎస్ '

**నవతెలంగాణ-భువనగిరి**

బీఆర్ఎస్ కాంగ్రెస్ ప్రభుత్వంపై బురదజల్లే ప్రయత్నం చేస్తోందని కాంగ్రెస్ పట్టణ మహిళా అధ్యక్షురాలు కల్యాస్వాతి అన్నారు. శనివారం భువనగిరి బస్టాండ్‌లో కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన 6 గ్యారంటీ లో భాగంగా మహిళాల కు ఉచిత బస్సు ప్రయాణం గురించి బస్సు డ్రైవర్ లను, కండక్టర్, మహిళా లను కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఈ పథకం చాలా మంది మహిళల కు ఉపయోగం లో ఉందని బీఆర్ఎస్ నేతలు జీర్ణించకు లేకపోతున్నారన్నారు . ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మహిళా నాయకురాలు పాల్గొన్నారు.

## రగ్గులు, గొడుగులు పంపిణీ

**నవతెలంగాణ-రామన్నపేట**

మండల కేంద్రంలోని 20 మంది పేద కుటుంబాలకు రగ్గులు, రోడ్డు పక్కన చిరు వ్యాపారాలు చేసే పేద వ్యాపారులకు గొడుగులను స్థానిక లయిన్స్ క్లబ్ ఆధ్వర్యంలో జేల్లా దశరథ, కేఎల్ ప్రసాద్ శనివారం అందజేశారు. ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ అధ్యక్షులు ఎస్ సంజీవరెడ్డి, యాపాల కృష్ణారెడ్డి, ఇంద్రసేనారెడ్డి, బొడ్డు వెంకటేష్, పనకంటి భాస్కరరావు, తాటికొండ సూర్యనారాయణ, బొడ్డు శంకరయ్య, ఐలయ్య, గోవర్ధనా చారి, అనంతరెడ్డి, యాదిరెడ్డి, తదితరులు ఉన్నారు.

## మృతురాలి కుటుంబానికి ఆర్థిక సాయం

**నవతెలంగాణ-వలిగొండరూరల్**

మండలంలోని పహిల్వాన్ పురంకు చెందిన రాగీరు పార్వతమ్మ అనారోగ్యంతో శనివారం మృతిచెందడంతో అదే గ్రామానికి చెందిన ఏ జె ఆర్ పౌండేషన్ అధినేత ఎలిమినేటి జంగా రెడ్డి ఏర్పాటుచేసిన 5 వేల రూపాయల ఆర్థిక సాయాన్ని ఫౌండేషన్ సభ్యులు అందజేశారు.

## మున్సిపాలిటీ భవన నిర్మాణ పనులను వెంటనే చేపట్టాలి

**నవతెలంగాణ-ఆలేరుటౌన్**

ఆలేరు పట్టణంలో నూతన మున్సిపాలిటీ, పురపాలక సంఘ భవన నిర్మాణ పనులు వెంటనే చేపట్టాలని బీజేపీనాయకులు బందెల సుభాష్ అన్నారు. ఆలేరు పట్టణంలో శనివారం పాత పురపాలక సంఘం భవన సముదాయ స్థలాన్ని నాయకులు సోమిశెట్టి మహేందర్, సుక్క రాజులతో కలసి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మున్సిపాలిటీ నూతన భవనానికి నిధులు కేటాయించకుండా గత బి ఆర్ ఎస్ ప్రభుత్వం కాలయాపన చేసి గత సంవత్సరం ఎన్నికల దృష్టిలో సెప్టెంబర్ లో నిధులు మంజూరైనట్టు మాజీ ఎమ్మెల్యే శంకుస్థాపన చేశారని తెలిఆపరు.. అసలు ఈ భవనానికి ఎన్ని రూపాయల నిధులు మంజూరైనట్టు కూడా స్పష్టత లేదని స్పష్టం చేశారు. ఇప్పుడు ప్రభుత్వం మారిందని గతంలో ఈ భవన నిర్మాణ కోసం విమర్శలు చేసినా కాంగ్రెస్, ప్రభుత్వం అధికారంలోకి రావడం జరిగిందని వీరైన టెండర్లను పిలిచి గుత్తేదారకు పనులు అప్పజెప్పి, తొందరగా భవన నిర్మాణం పూర్తి చేసి నూతన మున్సిపాలిటీ భవనం అందుబాటులోకి తేవాలని కోరారు. లేనియెడల బీజేపీ ఆధ్వర్యంలో ఆందోళన కార్యక్రమాలు చేపడతామని హెచ్చరించారు.

## రామచంద్రారెడ్డి సేవలు చిరస్మరణీయం

**నవతెలంగాణ-ఆలేరుటౌను**

తెలంగాణ సాయుధ పోరాట యోధులు, భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట యోధుడు కట్కూర్ రామచంద్ర రెడ్డి ప్రజా సేవలు చిరస్మరణీయమని సీపీఐ యాదాద్రి భువనగిరి జిల్లా కార్యదర్శి గోదా శ్రీరాములు అన్నారు. ఆలేరు పట్టణంలో విగ్రహాలకు, కొల్లూరు గ్రామంలో కట్కూర్ రామచంద్రారెడ్డి 42 వ వర్ధంతి పురస్కరించుకొని, కట్కూరి స్తూపం వద్ద శనివారం సిపిఐ పార్టీ ఆధ్వర్యంలో పూలమాలలువేసి నివాళులర్పించారు. సమావేశనికి అధ్యక్షులు సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యుడు చెక్క వెంకటేష్ అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా గోదా శ్రీరాములు మాట్లాడుతూ ఉద్యమ నేత కట్కూరి రామచంద్రారెడ్డి, సూర్యాపేట సమీపంలో గల దాశాయిగూడెం గ్రామం అమరజీవి దేవులపల్లి, పసును రు వెంకటేశం, పైసా ఇంద్రారెడ్డి నాయకత్వంలో ప్రజాఉద్యమాలు నిర్మించారన్నారు. మోత్కూరు కేంద్రంగా రామన్నపేట లో ఉద్యమాలు రూపొందించారన్నారు. ఈ సమావేశంలో నాయకులు అయిలీ సత్తయ్య ,బొలగాని సత్యనారాయణ, కొల్లూరి రాజయ్య, బండి జంగమ్మ, కుసునూరి హరిచంద్ర, కళ్యా%శీ% కృష్ణ, ఎషాల అశోక్, కేఆర్ ఫౌండేషన్ అధ్యక్షులు కట్కూరి రాంగోపాల్ రెడ్డి, పేరేపు రాములు , తెడ్డు ఆంజనేయులు, వెంకటేశం, మాణిక్యం, శివులలింగం, మాటూరు జానమ్మ, చవడబోయిన కనకయ్య, భారతమ్మ, సోమలింగం, జయమ్మ, లక్ష్మమ్మ భారతమ్మ తదితరులు పాల్గొన్నారు.

## అద్దంకి దయాకర్‌కు ఘన సన్మానం

**నవతెలంగాణ-ఆలేరుటౌన్**

తెలంగాణ ఉద్యమ నేత, తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీని అధికారంలోకి తేవడం కోసం కృషి చేసిన డాక్టర్ అద్దంకి దయాకర్ దంపతులను శనివారం వారి నివాసం వద్ద ,కాంగ్రెస్ పార్టీ ఆలేరు నియోజకవర్గ నాయకులు తుంగ కుమార్ మర్యాదపూర్వకంగా కలుసుకున్నారు. పూల బోకే అందజేసి పెళ్లి రోజు శుభాకాంక్షలు తెలియజేశారు. శాలువాతో ఘనంగా సన్మానించారు.

## వర్కట్‌పల్లి లో ఉచిత కంటి వైద్య పరీక్షలు

**నవతెలంగాణ-భువనగిరిరూరల్**

వలిగొండ మండలంలోని వర్కట్‌పల్లి గ్రామంలో హైదరాబాదు నుండి శంకరాకంటి ఆసుపత్రి నానక్ రామ్ హైదరాబాద్ , జిల్లా అంధత్వ నివారణ సంస్థ, సురేఖ ఐ కేర్ అండ్ ఆప్టికల్స్ హైదరాబాద్ వారు సంయుక్తంగా శనివారం ఉచిత కంటి వైద్య పరీక్షల శిబిరం నిర్వహించారు. ఈ శిబిరాన్ని ముఖ్యఅతిథిగా గ్రామ సర్పంచ్ మీసాల శేఖర్ ప్రారంభించారు. దాదాపుగా వందమందికి కంప్యూటర్ ద్వారా కంటి పరీక్షలు నిర్వహించి ,20 మందికి కంటి ఆపరేషన్లు అవసరం అని గుర్తించిన్నట్లు , గుర్తించిన వారిని అతి త్వరలో హైదరాబాద్ తీసుకెళ్లి ఉచితంగా కంటి ఆపరేషన్లు చేయిస్తామని నిర్వాహకులు డాక్టర్ ఉమామహేశ్వర్, శ్రీకళ, విశ్వమోహన్ ,బాలరాజు లు తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ పంచాయతీ కార్యదర్శి, వార్డు సభ్యులు, గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

## నిరుపేదలకు ప్రభుత్వ పథకాలు అందేలా కృషి

**నవతెలంగాణ-ఆలేరుటౌన్**

నిరుపేదలకు ప్రభుత్వ పథకాలు ఆర్ గ్యారెంటీ పథకాల అమలుకు ప్రభుత్వం కృషి చేస్తుందని ఆలేరు ఎంపీపీ గంధమాల అశోక్ అన్నారు. తూర్పు గూడెం గొలనుకొండ గ్రామాలలో శనివారం ప్రజా పాలన నిర్వహించగ హాజరై మాట్లాడారు. కాంగ్రెస్ పార్టీ ఎన్నికల హామీలైన ఆరు గ్యారెంటీ పథకాల విజయవంతం కొరకు చేపట్టిన ప్రజా పాలనలో ప్రజలకి ఆమోదయోగ్యంగా ప్రభుత్వం నిర్ణయాలు తీసుకుంటుంది అన్నారు. దరఖాస్తులు నింపే క్రమంలో తప్పులు లేకుండా చూసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో తహసిల్దార్ శ్రీనివాస్ రెడ్డి, ,ఎంపీడీవో జ్ఞాన ప్రకాష్ రావు, ఎంపీ ఓ సలీం, సర్పంచు వంగాల శ్రీశైలం, ప్రజా ప్రతినిధులు , వైద్య బృందం, ఆశా కార్యకర్తలు, వివిధ పార్టీల నాయకులు పాల్గొన్నారు.

## మధ్యలోనే నిలిపివేసిన డ్రెయినేజీ పైప్ లైన్ అభివృద్ధి పనులు



**నవతెలంగాణ-ఆలేరుటౌన్**

పురపాలక సంఘంలోని బీసీ కాలనీ 8వ వార్డులో వేస్తున్న డ్రెయినేజీ పైపులైన్ నిర్మాణ అభివృద్ధి పనులు మధ్యలోనే ఆగిపోయాయి. దాదాపు రెండు సంవత్సరాల క్రితం కాలనీలో 130 మీటర్ల పొడుగు గాను, 2,50,000 విలువ కమిటీ హాల్ నుండి బీసీ కాలనీ చివరి బజార్ వరకు అండర్ గ్రౌండ్ డ్రెయినేజీ పైపు లైన్ నిర్మాణ పనులకు మున్సిపల్ అధికారులు ప్రతిపాదనలో సిద్ధం చేశారు. జనగామ పట్టణానికి చెందిన కాంట్రాక్టర్ శివరాత్రి వెంకటేశంకు ఈ పనులు అప్పగించారు. అండర్ గ్రౌండ్‌లో వేయాల్సిన పైపులను కాంట్రాక్టర్‌తో పైపైనే వేపించి అధికారులు చేతులు దులుపుకున్నారు. దీనికి కారణం ప్రధానంగా బజారు ఇండ్లు లేకపోవడంతో కేవలం ప్లాట్లు ఉండడాన్ని ఆసరాగా తీసుకొని పనులు చేయించినట్లు తెలుస్తుంది.అయితే ఈ పైపుల మీద నుండి మొరం పోయాల్సి ఉండగా, కొన్నిచోట్ల పై పైన పోసి, మరికొన్నిచోట్ల మొరం పోయకుండానే వదిలిపెట్టి వెళ్లారు. దాదాపు రెండు లక్షల రూపాయల నుండి రెండున్నర లక్షల రూపాయల వరకు మొరం పోస్తేనే ఈ పైపులైన్లు సెట్ అయ్యే అవకాశం ఉందని విశ్లేషకులు చెబుతున్నారు. ఇది ఇలా ఉండగా కాంట్రాక్టర్ శివరాత్రి వెంకటేశంకు దాదాపు రెండున్నర నుండి మూడు సంవత్సరాలుగా కవస్తు ఉన్నప్పటికీ చేపట్టిన నిర్మాణ పనులకు డబ్బులు చెల్లించకుండా అటు అధికారులు, ఇటు ఓ ప్రజా ప్రతినిధి ఇబ్బందుల గురి చేస్తున్నట్లు తెలుస్తుంది. సదరు కాంట్రాక్టర్ ఈ పనుల నిమిత్తము ఇల్లు తాకట్టు పెట్టి బ్యాంకులో రుణం తీసుకువచ్చి మరి కాంట్రాక్టు పనులు పూర్తి చేసినట్లు తెలుస్తుంది.అప్పటికీ స్థానిక కమిషనర్ మున్సిపల్ చైర్మన్ స్పందించడం లేదని ఓ నాయకుని వద్ద వాపోయినట్లు విశ్వసనీయమైన సమాచారం.

ఆరో వార్డు వడ్డెర బస్తీలో మరో రెండు లక్షల 50 వేల రూపాయల విలువైన అండర్ డ్రైనేజీ నిర్మాణ పనులు చేపట్టారు. అధికారి స్థానిక కౌన్సిలర్ చెప్పిన విధంగా పనులు చేసినప్పటికీ అండర్ అండర్ గ్రౌండ్ డ్రైనేజీ కి వేసిన జాలీలు భారీ వర్షాలు కురిసినప్పుడు వరదలకు జలీల వద్ద చెత్త తట్టడము తో, వర్షం నీరు సాఫీగా వెళ్లేందుకు జలీలు తీసివేసి నీళ్ల వెళ్లే విధంగా స్థానిక మున్సిపల్ కార్మికులు పనులు చేశారు. చెత్త తట్టి పైప్ లైన్లు పూర్తిగా బ్లాక్ అయ్యాయి. ఆ మురుగు నీరు వేరే ప్లాట్ల మీదుగా, పాతమోరి లో నుండి బయటికి వెళ్లిపోతున్నాయి. ఇక్కడ డ్రైనేజీ ఎక్కడ పడితే అక్కడ ప్రవహిస్తూంది. ఈ కారణంగానే ఆ సదర్ కాంట్రాక్టర్‌ఖు 2 లక్షల 50 వేల రూపాయలు నిలిపివేసినట్లు తెలుస్తుంది. అవార్డులో మరో లక్ష విలువైన అండర్ గ్రౌండ్ డ్రైనేజీ నిర్మాణ పని చేపట్టారు.6 లక్షల పనికి గాను ఎంబి 5 లక్షల విలువ ఎంబి రికార్డు అధికారులు చేశారు. లక్షల పనిలో కాంట్రాక్టర్‌కు కేవలం 70000 మాత్రమే ఇచ్చి, మిగతా 5 లక్షల 30 వేల రూపాయల రుసుం ఇచ్చేందుకు పని బాగాలేదని చెబుతూ సతాయిస్తున్నట్లు తెలుస్తుంది. కమిషనర్, ఇతర అధికారులు ఎతః మారారు కానీ ఆయన బిల్లు మాత్రం రాలేదు.

ఇదే విధంగా తమకు నచ్చిన కాంట్రాక్టర్లకు మాత్రం బిల్లులు ఇస్తున్నారని, నచ్చని కాంట్రాక్టర్లను ఇబ్బందులకు గురిచేస్తున్నారని ఆరోపణలు వినవస్తున్నాయి. ఒక కాంట్రాక్టర్ పనులు దక్కించుకుంటే అతని చేత పనులు మాన్పించి మరో కాంట్రాక్టర్ చేత పనులు చేస్తున్నట్లు గుసగుసలు వినిపిస్తున్నాయి.

ఇ విషయంపై మున్సిపల్ చైర్మన్ వస్పరి శంకరయ్య కు నవతెలంగాణ రిపోర్టర్ యెలుగల కుమారస్వామి ఫోన్ చేయగా స్విచ్ ఆఫ్ ఉంది.

కమిషనర్ చక్రపాణి కి ఫోన్ చేయగా ఫోన్ రిసీవ్ చేయలేదు. వెంటనే పక్కాగ పనులు చేపట్టాలని స్థానిక ప్రజలు కాలనీవాసులు కోరుతున్నారు.

## రమావత్ కళ్యాణికి సన్మానం



**నవతెలంగాణ-చౌటుప్పల్‌రూరల్**

తెలంగాణ రాష్ట్ర గురుకుల పాఠశాల కళాశాల చౌటుప్పల్ (బాలికల)లో సమగ్ర శిక్ష తెలంగాణ ప్రభుత్వం ఆధ్వర్యంలో నిర్వహించిన కళా ఉత్సవ కార్యక్రమం లో జాతీయస్థాయిలో జానపద గీతాలాపన విభాగంలో ఎంపిక కాబడిన 9వ తరగతి విద్యార్థి కుమారి రామావత్ కళ్యాణి శనివారం సన్మానించారు. జాతీయస్థాయిలో ఢిల్లీ నెహ్రూ బాల భవన్ వెళుతున్నందుకు అభినందిస్తూ విజయాన్ని ఆకాంక్షిస్తూ పాఠశాల ఆవరణలో శనివారం చౌటుప్పల్ మున్సిపల్ చైర్మన్ వెన్ రెడ్డి రాజు రమావత్ కళ్యాణిని ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో SMC చైర్మన్ చింతల సాయిలు, పాఠశాల ప్రిన్సిపాల్ మరియు ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొని రామావత్ కళ్యాణికి అభినం దనలు తెలిపారు.

## మంత్రి తుమ్మలను కలిసిన డాక్టర్ నగేష్

**నవతెలంగాణ-ఆలేరుటౌన్**

తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి, ఉమ్మడి నల్లగొండ జిల్లా ఇన్చార్జి మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ని హైదరాబాదులో శనివారం తన అధికార నివాసం వద్ద, ఆలేరు మాజీ ఎమ్మెల్యే, జడ్పీ ఫ్లోర్ లీడర్ డాక్టర్ కుడుదుల నగేష్ మర్యాదపూర్వకంగా కలుసుకున్నారు. పూల బొకే అందజేసి శుభాకాంక్షలు తెలియజేశారు. వెనుకబడిన ఉమ్మడి నల్లగొండ జిల్లా అభివృద్ధికి తోడ్పాటు అందించాలని విజ్ఞప్తి చేశారు.

## పలు బాధిత కుటుంబాలకు పరామర్శ



నవతెలంగాణ-యాదగిరిగుట్టరూరల్

మండలంలోని రామాజీపేటకు చెందిన కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుడు కుండే సిద్ధులు ఇటీవల రోడ్డు ప్రమాదంలో గాయపడ్డాడు. శనివారం అతన్ని ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య పరామర్శించారు. అనంతరం అదే గ్రామానికి చెందిన బీర్ల రాములు అత్తమ్మ పోచమ్మ మృతి చెందగా ఆమె కుటుంబాన్ని పరామర్శించి, ప్రగాఢ సానుభూతి తెలియజేసి కుటుంబానికి అండగా ఉంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆ పార్టీ కార్యకర్తలు, నాయకులు పాల్గొన్నారు.

## బీర్ల ఐలయ్య క్యాలెండర్ ఆవిష్కరణ

నవతెలంగాణ-రాజాపేట



మండలంలోని బొందుగుల గ్రామంలో ప్రభుత్వ విప్, ఆలేరు శాసనసభ్యులు బీర్ల ఐలయ్య నూతన సంవత్సర ఆరు గ్యారెంటీ పథకాలతో కూడిన క్యాలెండర్‌ను కాంగ్రెస్ మండల ప్రధాన కార్యదర్శి సురేందర్ రెడ్డి గ్రామ శాఖ అధ్యక్షులు బాల్ద శ్రీకాంత్ ఆధ్వర్యంలో శనివారం ఆవిష్కరించారు. కాంగ్రెస్ పార్టీ అభివృద్ధికి ప్రతి ఒక్కరూ కట్టుబడి ఉండాలని కోరారు. ఈ కార్యక్రమంలో మరల సిద్దేశ్వర్, నవీన్, నాగులు, మరలమల్లేశం, అశోక్ తదితరులు పాల్గొన్నారు.



నల్లగొండ మున్సిపాలిటీ కుర్చీపై కన్నేసింది కాంగ్రెస్. అవిశ్వాస అస్త్రంతో కైవసం చేసుకోవాలని చూస్తోంది. ఇప్పటికే బీఆర్ఎస్‌కు చెందిన కౌన్సిలర్లు హస్తం కండువా కప్పుకోవటంతో త్వరలోనే ఈతంతు పూర్తయ్యే అవకాశం కనిపిస్తోంది. రాష్ట్రంలో అధికారం మారడం, జిల్లాల రాజకీయ ముఖచిత్రాల్లో మార్పులకు కారణమవుతోంది. గతేడాది తెలంగాణ శాసన సభ ఎన్నికల్లో మెజారిటీ సాధించి కాంగ్రెస్ అధికార పగ్గాలు చేపట్టగా, పదేళ్ల బీఆర్ఎస్ పాలనకు తెరపడింది. బీఆర్ఎస్ 2018లో రెండో సారి అధికారం చేపట్టాక జరిగిన అన్ని స్థానిక సంస్థల ఎన్నికల్లో విజయాలు సాధించింది. ప్రధానంగా మున్సిపాలిటీల్లో మెజారిటీ బీఆర్ఎస్ వశం అయ్యాయి. కొన్నిచోట్ల అధికారంలోకి రాగలిగిన స్థాయిలో బలం తెచ్చుకున్నా, కాంగ్రెస్ స్థానిక పీఠాలకు దూరం కావాల్సి వచ్చింది. ఎక్స్ అఫీషియో సభ్యుల ఓట్లతో బీఆర్ఎస్ గట్టెక్కింది. ఇపుడు పరిస్థితి మారింది. బీఆర్ఎస్ అధికారం నుంచి దిగిపోయి, పాలన కాంగ్రెస్ చేతికి వచ్చింది. దీంతో కాంగ్రెస్ స్థానిక నాయకత్వాలు మున్సిపాలిటీల్లో అధికారం కోసం ఎత్తులు వేస్తున్నాయి.

# అవిశ్వాస అస్త్రం..!

- మున్సిపాలిటీల కైవసంపై 'కాంగ్రెస్' కన్ను
- ముందే పార్టీ మారిన బీఆర్ఎస్ చైర్మెన్లు
- హాట్ టాపిక్ గా నల్గొండ మున్సిపాలిటీ

నవతెలంగాణ-నల్గొండటౌన్

ఉమ్మడి నల్గొండ జిల్లాలో మొత్తం 19 మున్సిపాలిటీలు ఉన్నాయి. వీటిలో అతి ముఖ్యమైనది నల్గొండ జిల్లాకేంద్ర మున్సిపాలిటీ. ఈ మున్సిపాలిటీని చేజిక్కించుకునేందుకు కాంగ్రెస్ వ్యూహాత్మకంగా వ్యవహరిస్తోంది. ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా ఉన్న 19 మున్సిపాలిటీల్లో నల్గొండ, నేరెడుచర్ల, నందికొండ, హాలియా, చండూరు, కోదాడ, భువనగిరి, మోత్కూరు, ఆలేరు మున్సిపాలిటీల చైర్మెన్లను దించేసి తమ పార్టీని మున్సిపల్ పీఠం ఎక్కించేందుకు ప్రయత్నాలు జరుగుతున్నాయి. దీనికోసం మున్సిపల్ చైర్మెన్లపై అవిశ్వాస నోటీలను ఆయా జిల్లాల కలెక్టర్లకు అందజేశారు. కొన్ని చోట్ల కాంగ్రెస్ మంచి మెజారిటీతో మున్సిపాలిటీలను కైవసం చేసుకున్నా.. ఆ తర్వాత వారిపై ఒత్తిళ్ల పెట్టడం ద్వారా చైర్మెన్లు, పాలకవర్గంలోని అత్యధిక మంది కౌన్సిలర్లు పార్టీ మారి గులాబీ కండువాలు కప్పుకునేలా చేయగలిగారు. ఇలాంటి మున్సిపాలిటీల్లో ఇదే వ్యూహాన్ని ఇపుడు కాంగ్రెస్ అమలు చేయాలని చూస్తోంది.

**ముందే పార్టీ మారిన బీఆర్ఎస్ చైర్మెన్లు...**

ఉమ్మడి నల్గొండ జిల్లాలో అయిదు మున్సిపాలిటీల చైర్మెన్లు ముందుగానే బీఆర్ఎస్ నుంచి కాంగ్రెస్‌లోకి మారిపోవడంతో వీరు అవిశ్వాస తీర్మానాల నుంచి బయటపడ్డారు. దేవరకొండ, చిట్యాల, హుజూర్‌నగర్, యాదగిరిగుట్ట, చౌటుప్పల్ మున్సిపాలిటీ చైర్మన్లు బీఆర్ఎస్ నుంచి కాంగ్రెస్‌లో చేరారు. దీంతో ఈ మున్సిపాలిటీలు కాంగ్రెస్ ఖాతాలోకి వచ్చాయి. ఈ మున్సిపాలిటీల్లో ఎలాంటి పదవుల మార్పిడికి అవకాశం లేకుండా పోయింది. వీరంతా మొన్నటి శాసన సభ ఎన్నికలకు ముందే పార్టీ మారి, కాంగ్రెస్ అభ్యర్థుల కోసం పనిచేశారు. వారంతా ఎన్నికల్లో విజయం సాధించడంతో మున్సిపల్ చైర్మెన్లు తమ పదవులు కాపాడుకున్నట్టు అయ్యింది.

**హాట్ టాపిక్ గా నల్గొండ మున్సిపాలిటీ....**

ఉమ్మడి నల్గొండ జిల్లా కేంద్రమైన నల్గొండ మున్సిపాలిటీ వ్యవహారం ఇపుడు హాట్ టాపిక్‌గా మారింది. 48 మంది కౌన్సిలర్లు ఉన్న ఈ మున్సిపాలిటీలో ఇపుడు బీఆర్ఎస్‌లో కేవలం ఎనిమిది మంది మాత్రమే మిగిలారు. గత మున్సిపల్ ఎన్నికల్లో బీఆర్ఎస్, కాంగ్రెస్ సమ ఉజ్జీలుగా కౌన్సిలర్లను గెలుచుకున్నా.. ఎమ్మెల్యే, ఎమ్మెల్సీలు, రాజ్యసభ సభ్యుల ఎక్స్ అఫీషియో ఓట్లతో కాంగ్రెస్ మున్సిపల్ పీఠాన్ని ఎక్కకుండా అడ్డుకుని బీఆర్ఎస్ నుంచి సైదిరెడ్డిని చైర్మెన్ చేశారు. కానీ, ఎన్నికల ముందే బీఆర్ఎస్ కు చెందిన వైస్ చైర్మెన్ అబ్బగోని రమేష్ గౌడ్ సహా, పది మంది కౌన్సిలర్లు గులాబీ గూటిని వీడి కాంగ్రెస్ కండువాలు కప్పుకున్నారు. ఆ తర్వాత కూడా మరికొందరు పార్టీ మారారు. ఇదే అదునుగా మున్సిపాలిటీలో కాంగ్రెస్ ఫ్లోర్ లీడర్ గా ఉన్న బుర్రి శ్రీనివాస్ రెడ్డిని మున్సిపల్ చైర్మెన్ చేసేందుకు అన్ని ఏర్పాట్లూ జరుగుతున్నాయి. ఇప్పటికే కలెక్టర్ అవిశ్వాస నోటీసు ఇవ్వడంతో ఈ నెల 8వ తేదీన ప్రత్యేక సమావేశం ఏర్పాటుకు ఆదేశాలు జారీ చేశారు. ఆ రోజు అవిశ్వాస తీర్మానంపై ఓటింగ్ జరగనుంది. ఈ సమావేశాన్ని అడ్డుకునేందుకు చైర్మెన్ సైదిరెడ్డి హైకోర్టు గడప తొక్కారు. పార్టీ రాష్ట్ర నాయకత్వం నుంచి విప్ జారీ చేయించే ప్రయత్నాలు కూడా జరిగాయి. కాగా, 8వ తేదీ సమావేశం తర్వాత.. ఈ నెల 16వ తేదీన కాంగ్రెస్ నుంచి చైర్మెన్ ఎన్నిక ఉంటుందన్న భరోసాలో కాంగ్రెస్ నాయకత్వం ఉంది. జిల్లా వ్యాప్తంగా మున్సిపాలిటీల్లో జరుగుతున్న అవిశాస రాజకీయాలు చర్చనీయాంశమవుతున్నాయి.



### అభయహస్తం దరఖాస్తులు ...
## జాగ్రత్తగా ఆన్ లైన్ చేయాలి

- కలెక్టర్ హనుమంతు కె జెండగే

నవతెలంగాణ-గుండాల

అభయ హస్తం ఆరు గ్యారెంటీల పథకం లబ్ధికోసం ప్రజాపాలన కార్యక్రమంలో ప్రజలు అందించిన దరఖాస్తులను జాగ్రత్తగా ఆన్ లైన్ చేయాలని జిల్లా కలెక్టర్ హనుమంతు కే.జెండగే అధికారులకు సూచించారు. శనివారం ఆయన గుండాల,మోత్కూరు మండల అభివృద్ధి అధికారి కార్యాలయాలలో డేటా ఎంట్రీ ఆపరేటర్లు నిర్విహిస్తున్న ప్రజాపాలన దరఖాస్తుల ఆన్ లైన్ నమోదు ప్రక్రియను పరిశీలించారు.ప్రతి దరఖాస్తును జాగ్రత్తగా పరిశీలించాలని,దరఖాస్తులో పేర్కొన్న వివరాలను మాత్రమే ఆన్లైన్ నమోదు చేయాలని,నమోదు అనంతరం ప్రీవ్యూ చూసి సబ్మిట్ చేయాలని,సబ్మిట్ చేసిన తరువాత వచ్చే నెంబరును దరఖాస్తు మీద తప్పనిసరిగా వ్రాయాలని సూచించారు.ఆన్ లైన్ నమోదును తరచూ పరిశీలిస్తుండాలని,ఆన్లైన్ పూర్తి అయిన దరఖాస్తులను జాగ్రత్తగా భద్రపరచాలని అధికారులను ఆదేశించారు.ఈకార్యక్రమాలలో సంబంధిత మండల స్పెషల్ ఆఫీసర్లు వెంకటేశ్వర్లు, యాదయ్య,రాజారాం తహశీలుదార్లు జలకుమారి,రాంప్రసాద్,పార్థసింహారెడ్డి ఎంపీడీఓలు శ్రీనివాసులు,మనోహరరెడ్డి,నిరంజన్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

**ఆత్మకూర్ ఎం :** ప్రజా పాలన కార్యక్రమంలో ప్రజల ద్వారా వచ్చిన దరఖాస్తులను డాటా ఎంట్రీలో తరగతిగా ఎంట్రీ చేయాలని జిల్లా కలెక్టర్ హనుమంత్ కె జెండగే అన్నారు. శనివారం మండల కేంద్రంలోని మండల పరిషత్ కార్యాలయంలో ఏర్పాటుచేసిన డాటా ఎంట్రీ సెంటర్‌లను ఆయన సందర్శించి పరిశీలించారు. దరఖాస్తులలో వచ్చిన సమాచారాన్ని ఎలాంటి తప్పులకు లేకుండా డాటా ఎంట్రీ ల వెంటనే సమాచారాన్ని పొందుపరచాలని అధికారులకు ఆయన సూచించారు ఈ కార్యక్రమంలో ఇన్చార్జి తహసీల్దార్ ప్రతాప్ సింహ రెడ్డి, ఎంపీడీవో నిరంజన్ వలి, ఎంపీ ఓ పద్మావతి , తదితరులు పాల్గొన్నారు.

## పట్టభద్రులు ఓటు నమోదును చేసుకోవాలి

- ఆర్డీఓ బి.చెన్నయ్య

నవతెలంగాణ-మిర్యాలగూడ



రాబోయే పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల గాను పట్టభద్రులు తమ ఓటుహక్కును నమోదు చేసుకోవాలని ఆర్డీఓ బి. చెన్నయ్య కోరారు.శనివారం స్థానిక తన కార్యాలయంలో విలేకర్లతో మాట్లాడారు.తెలంగాణ ఎన్నికల కమిషన్ ఆదేశానుసారం నల్లగొండ, ఖమ్మం వరంగల్ నియోజవర్గం పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికలకుగాను ఓటర్ల జాబితా తయారు చేసేందుకు నోటిఫికేషన్ విడుదలైందన్నారు.పట్టభద్రుల ఓటర్ల జాబితా సిద్ధం చేసేందుకు పట్టభద్రుల నుండి దరఖాస్తుల స్వీకరిస్తున్నామని తెలిపారు. మండలకేంద్రాల వారీగా డిప్యూటీ తహసీల్దార్,తహసీల్దార్, డివిజన్‌కేంద్రాల్లో డీఏఓ,ఆర్డీఓలు సహాయ ఓటు నమోదు అధికారులుగా బాధ్యతలు నిర్వర్తిస్తున్నారని తెలిపారు.ఆయా తహసీల్దార్ కార్యాలయాలలో ఓటు నమోదు కోసం దరఖాస్తులు ఉచితంగా అందించబడుతుందని తెలిపారు.ఒకటి నవంబర్ 2023 నాటికి మూడు సంవత్సరాలు ముందుగా డిగ్రీ దానికి సమానమైన తస్సమాన, డిప్లమా, ఇంజనీరింగ్ పూర్తిచేసిన అభ్యర్థులు ఓటు నమోదు చేసుకునేందుకు అర్హులని తెలిపారు. ఓటు నమోదు ఆన్‌లైన్‌లో కూడా చేసుకోవచ్చుని, మాన్యువల్‌గా చేసుకున్నప్పుడు ధ్రువీకరణ పత్రాలు జత చేయాల్సి ఉంటుందన్నారు. సహాయ నమోదు అధికారులకు దరఖాస్తులు అందించేటప్పుడు ఒరిజినల్ సర్టిఫికెట్లను చూపించాల్సి ఉంటుందని తెలిపారు. జిరాక్స్ ధ్రువీకరణ పత్రాలపై గెజిటెడ్ అధికారితో అటేష్టెడ్ చేయించినట్టయితే ఒరిజినల్ సర్టిఫికెట్స్ చూపించాల్సిన అవసరం ఉండదని చెప్పారు. పోస్టల్ ద్వారా దరఖాస్తులు పంపించినట్లయితే డిక్లరేషన్ ఇవ్వాల్సి ఉంటుందని తెలిపారు. ఓటు నమోదు దరఖాస్తులను ఫిబ్రవరి 6 వరకు తీసుకోబడుతుందని ఫిబ్రవరి 24న ముసాయిదా ఓట్ల జాబితాను విడుదల చేస్తామని చెప్పారు. ఆ తర్వాత మార్చి 14 వరకు అభ్యంతరాలు ఫిర్యాదులు స్వీకరిస్తామని వాటిని విచారించి ఏప్రిల్ 4న తుది ఓటర్ జాబితాను విడుదల చేస్తామని చెప్పారు.ప్రతి ఒక్క పట్టభద్రుడు తప్పనిసరిగా తమ ఓటు హక్కును నమోదు చేసుకోవాలని సూచించారు. ఆయన వెంట డీఏఓ రాధా, ఎన్నికల డిప్యూటీ తహసీల్దార్ కల్పన, సీనియర్ అసిస్టెంట్ జానీ షరీఫ్, సీసీలు అబ్రోజ్, ఫణి పాల్గొన్నారు.

## పాఠశాలకు వచ్చే విద్యార్థుల సంఖ్యను పెంచండి

నవతెలంగాణ-నకిరేకల్



మండలంలోని నరసింహపురం గ్రామ ప్రాథమిక పాఠశాలను ఎంపీపీ బచ్చుపల్లి శ్రీదేవి గంగాధర్ రావు శనివారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. పాఠశాలలో విద్యార్థులకు కల్పిస్తున్న వసతుల ఏర్పాట్లను పరిశీలించి విద్యార్థుల డ్రాపౌట్స్ పై ప్రత్యేక దృష్టి పెట్టాలని ఉపాధ్యాయులకు సూచించారు. అనంతరం గ్రామంలోని మురికి కాలువలను పరిశీలించి అపరిశుభ్రంగా ఉన్న కాలువలను వెంటనే శుభ్రం చేయాలని పంచాయతీ సిబ్బందిని ఆదేశించారు ఈ కార్యక్రమంలో ఎంపీడీవో రమేష్ దీన్ దయాల్, ఎంపీ ఓ నాగలక్ష్మి, సర్పంచ్ మాలే నవీన్, ఉపాధ్యాయులు, బి జి ఆర్ సైన్యం ప్రతినిధులు పాల్గొన్నారు.

**2రైటప్: అధికారులకు వినతిపత్రం అందజేస్తున్న దృశ్యం**



## కోతుల బెడద నుండి కాపాడాలని వినతి

నవతెలంగాణ-చౌటుప్పల్

చౌటుప్పల్ మున్సిపల్ కేంద్రంలో కోతుల బెడద నుండి కాపాడాలని కోరుతూ శనివారం భవానీ యూత్ అధ్యక్షులు వరగంటి మహేందర్‌గౌడ్ ప్రజాపాలనలో పాల్గొన్న అధికారులకు వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మెన్ బత్తుల శ్రీశైలంగౌడ్, భవానీ యూత్ వ్యవస్థాపక అధ్యక్షులు వరగంటి రాజేందర్‌గౌడ్, ప్రధానకార్యదర్శి చింతకింది శ్రీనివాస్‌గౌడ్, తిరందాసు మహేశ్, ఎమ్‌డి.వసీమ్, పబ్బు సత్యంగౌడ్, సింగనబోయిన రమేశ్‌యాదవ్ పాల్గొన్నారు.



## విద్యతోపాటు క్రీడల్లోనూ రాణించాలి

- జనయేత్రి ఫౌండేషన్ ఆధ్వర్యంలో సన్మానం

నవతెలంగాణ-మిర్యాలగూడ

విద్యార్థులు విద్యతో పాటు క్రీడల్లో రాణించాలని జనమైత్రి ఫౌండేషన్ చైర్మెన్ డాక్టర్ మునీర్ అహ్మద్ కోరారు. ఇటీవల మధ్యప్రదేశ్‌లో జరిగిన 67వ జాతీయ స్కూల్ స్థాయి క్రీడలలో తైక్వాండోలో అండర్ 14 విభాగంలో కామాక్షయ పతకం సాధించిన స్థానిక ఎస్ఆర్జిజి పాఠశాలకు చెందిన విద్యార్థిని మాయెరా ఖుల్సుమ్‌ను శనివారం శాలువా పూలదండలతో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు తమ నైపుణ్యాన్ని ప్రదర్శించి దేశానికి రాష్ట్రానికి మంచి పేరు తీసుకురావాలని కోరారు. విద్యా వైద్య క్రీడలలో రాణించిన విద్యార్థులకు జనమైత్రి ఎప్పుడు అండగా ఉంటుందని చెప్పారు. ఈ కార్యక్రమంలో రషీద్ అహ్మద్ షరీఫ్, సాయి, షాహిర్, హరి, శ్రీనివాసరెడ్డి, యాదగిరి, సందీప్, ఫెరోజా, నందిని, విజయ, అంజుమ్ తదితరులు పాల్గొన్నారు.

## పేద కుటుంబాలకు ఆరు గ్యారంటీలు అందజేస్తాం

- ప్రజాపాలన కార్యక్రమంలో ఎమ్మెల్యే వీరేశం

నవతెలంగాణ-నకిరేకల్



రాష్ట్రంలో పేద కుటుంబాలకు కాంగ్రెస్ ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఆరు గ్యారంటీలను అందజేస్తామని స్థానిక ఎమ్మెల్యే వేముల వీరేశం పేర్కొన్నారు. శనివారం మండలంలోని నరసింహపురం గ్రామంలో జరిగిన ప్రజాపాలన కార్యక్రమాన్ని ఉద్దేశించి మాట్లాడారు. ప్రజా ప్రభుత్వం రాష్ట్రంలో ఏర్పడిన 48 గంటల్లోనే మహిళలకు ఉచిత బస్సు సౌకర్యం, ఆరోగ్య పథకం కింద రూ. 10 లక్షల పెంచినట్లు తెలిపారు. గత ప్రభుత్వంలో పింఛన్లు రేషన్ కార్డులు అందలేదన్నారు. 2024 జనవరి నుండి 2025 జనవరి వరకు నిరుద్యోగ యువతకు రెండు లక్షల ఉద్యోగాలు కల్పిస్తామన్నారు. బిఆర్ఎస్ నేతలు కాంగ్రెస్ ప్రభుత్వం పై విమర్శలు చేస్తే ఊరుకునేది లేదన్నారు. నిర్మాణాత్మక సలహాలు ఉంటే ఇవ్వవచ్చని తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన నెల రోజుల్లోనే 6 గ్యారంటీలకు గ్యారెంటీ కింద ప్రజాపాలన కార్యక్రమం నిర్వహిస్తున్నామని తెలిపారు ఇది జీర్ణించుకోలేని టిఆర్ఎస్ నేతలు అసత్య ఆరోపణలు చేస్తే సహించబోమన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ బచుపల్లి శ్రీదేవి గంగాధర్ రావు, ఎంపీడీవో రమేష్ దీన్ దయాల్, సర్పంచ్ మాలే పవన్, అధికారులు, స్థానికులు పాల్గొన్నారు.

**మండలాపురంలో**

మండలంలోని మండలాపురం గ్రామంలో ప్రజాపాలన కార్యక్రమాన్ని ఎంపీపీ బాచుపల్లి శ్రీదేవి గంగాధర్ రావు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడారు. ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ గుడుగుంట్ల లక్ష్మమ్మ శంభయ్య, ఎంపిటిసి ఇమ్మడపాక లక్ష్మి, ఎంపీడీవో రమేష్ దీన్ దయాల్, ఎంపీ ఓ నాగలక్ష్మి, కార్యదర్శి శంకర్ తదితరులు పాల్గొన్నారు.

## అర్హులందరికీ పథకాలు

- ఎమ్మెల్యే మందుల సామేల్

నవతెలంగాణ-శాలిగౌరారం



కాంగ్రెస్ ప్రభుత్వం తీసుకొచ్చిన ఆరు గ్యారంటీల పథకాలను అర్హులందరికీ అందజేస్తామని ఎమ్మెల్యే మందుల సామేల్ అన్నారు. శనివారం మండలంలో వల్లాల గ్రామంలో రామలింగేశ్వర స్వామి ముఖద్వార రాజగోపురం శంకుస్థాపన చేశారు. హైస్కూలులో అదనపు తరగతిగదిని ప్రారంభించారు. పీఆర్‌టీయూ నూతన క్యాలెండర్‌ను ఆవిష్కరించారు. అనంతరం హెల్త్ సబ్ సెంటర్‌కు శంకుస్థాపన చేశారు. తర్వాత గ్రామపంచాయతీ వద్ద ఏర్పాటు చేసిన సభలో ఆయన మాట్లాడుతూ గత ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ ప్రజలకు ఇచ్చిన 6గ్యారంటీల హామీలను తూచా తప్పకుండ పథకాలు లబ్ధిదారులందరికీ అమలయ్యే విధంగా చర్యలు తీసుకుంటామన్నారు. ఈ కార్యక్రమంలో టీపీసీసీ రాష్ట్ర ఉపాధ్యక్షులు చామల కిరణ్ కుమార్ రెడ్డి, శాలిగౌరారం జెడ్పీటీసీ ఎర్ర రణిల-యాదగిరి, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కందాల సమరం రెడ్డి, వల్లాల సర్పంచ్ ఇంతియాజ్, వల్లాల ఎంపీటీసీ మాధగాని కవిత-రామలింగం ,మాదారం ఎంపిటిసి నోముల జనార్ధన్, ఉప్పలంచ సర్పంచ్ బండారు మల్లయ్య , కాంగ్రెస్ నాయకులు తీర్పారి మల్లయ్య, చింత ధనుంజయ, నక్క మల్లేష్, మండల కాంగ్రెస్ నాయకులు ఎస్సీ సెల్ మండల అధ్యక్షులు పెరమండ్ల నరేష్ కార్యకర్తలు పాల్గొన్నారు.

## దరఖాస్తులు ఆన్‌లైన్‌లో సాధ్యమైనంత తొందరలో పూర్తి చేయాలి

- హుజూర్‌నగర్ ఆర్డీఓ జగదీశ్వర్‌రెడ్డి

నవతెలంగాణ-నేరేడుచర్ల



ప్రజాపాలన కార్యక్రమం చివరి రోజున పురపాలక సంఘం, నేరేడుచర్లపరిధిలోని 15వ వారుల్డో శనివారం ప్రారంభించారు.ఈ సందర్భంగా హుజూర్‌నగర్ ఆర్డీఓ జగదీశ్వర్‌రెడ్డి మాట్లాడారు. ప్రజాపాలనలో స్వీకరించిన దరఖాస్తులను ఆన్‌లైన్‌చేసేందుకు మున్సిపల్ కార్యాలయంలో 12 మంది కంప్యూటర్ ఆపరేటర్లను నియమించామన్నారు. ఆన్‌లైన్‌పనులను ఆర్డీఓ పరివీలించారు.లబ్ధిదారులు అందించిన దరఖాస్తు ఆనైలైన్ ప్రక్రియలో ఎటువంటి తప్పిదాలు జరగకుండా సాధ్యమైనంత తొందరగా పూర్తి చేయాలని ఆదేశించారు.ఈ కార్యక్రమం లో మున్సిపల్ చైర్మెన్ చందమళ్ళ జయబాబు, కమిషనర్ ఎన్.వెంకటేశ్వర్లు, 2వ వార్డు కౌన్సిలర్ రణపంగ నాగయ్య, 11వ వార్డు కౌన్సిలర్ బచ్చలకూరి ప్రకాష్ , 15వ వార్డు కౌన్సిలర్ కుంకు సులోచన, విద్యుత్ ఏఈ పందిరి శ్రీనివాస్, మేనేజర్ అశోక్ ఒడ్డి కార్యాలయ అధికారులు, వార్డు అధికారులు, ఆర్పీలు, అంగన్వాడీ టీచర్లు, ఆశాకార్యకర్తలు పాల్గొన్నారు.

## ఆరు గ్యారెంటీల అమలు తప్పనిసరి

నవతెలంగాణ-మునగాల



ఆరుగ్యారంటీలను తక్షణమే అమలు చేసే విధంగా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని సీపీఐ(ఎం) మండల కార్యదర్శి చందాచంద్రయ్య డిమాండ్ చేశారు.శనివారం ఆయన విలేకర్లతో మాట్లాడారు.గృహ అవసరాల కోసం వినియోగదారులకు అందిస్తామన్న 200 యూనిట్ల విద్యుత్ సరఫరాలో జాప్యం ఎందుకని ప్రశ్నించారు.లబ్ధిదారులకు రూ.500కే గ్యాస్ ఇచ్చే దానిలో ఆలస్యం దేనికని నిలదీశారు.అధికారం చేపట్టిన వెంటనే రూ.2 లక్షల రైతుల రుణమాఫీ చేస్తామన్న హామీ ఏమైందన్నారు.రుణ మాఫీ రైతుబంధు కోసం రైతాంగం ఎదురుచూస్తుందని తెలిపారు. యాసంగి సీజన్‌లో రైతులు వ్యవసాయ పెట్టుబడుల కోసం తిప్పలు పడుతున్నారని చెప్పారు.వరిధాన్యంపై క్వింటాల్‌కు రూ.500 బోనస్‌గా ఇచ్చి రైతుల వద్ద ధాన్యం కొనుగోలు చేస్తామన్న హామీని అమలు చేయాలన్నారు.ఎన్నికలకు ముందు ప్రజలకు ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని సూచించారు.ప్రభుత్వ పథకాల కోసం గ్రామాల్లో వందలాది మంది దరఖాస్తు చేసుకు న్నారని చెప్పారు.మహిళలకు ఉచిత బస్సు ప్రయాణ సౌకర్యం కల్పించిన విధంగానే అన్ని పథకాలను ప్రజలకు అందించాలని కోరారు.ఈ సమావేశంలో పార్టీ మండల కమిటీ సభ్యులు బచ్చలకూర స్వరాజ్యం, దేశిరెడ్డి స్టాలిన్‌రెడ్డి పాల్గొన్నారు.

## నాసిరకం విత్తనాలు విక్రయించిన డీలర్‌పై చర్య తీసుకోవాలి

నవతెలంగాణ-దామరచర్ల



తనకు నాసిరకం విత్తనాలు అమ్మి నష్టపరిచిన డీలర్‌పై చర్యతీసుకోవాలని మండలంలోని పార్థునాయక్‌తండా సర్పంచ్ ఆడావత్ అనంద్‌నాయక్ డిమాండ్ చేశారు. దామరచర్లలో శనివారం ఆయన విలేకర్లతో మాట్లాడారు. తనకు కొండపోల్ రెవిన్యూ శివారు నందు 10 ఎకరాల వ్యవసాయ భూమి ఉందన్నారు.ఆ భూమిలో గతేడాది యాసంగి పంట వేయుటకుగాను మహేంద్ర-60 రకం విత్తనాలు 10 కిలోల బస్తాలు 10 రూ.11వేలతో మిర్యాలగూడ పట్టణంలో గల అనంత రాములు దుకాణంలో కొనుగోలు చేశామన్నారు.నవంబర్ 10న నారుపోసి, వచ్చి నారును డిసెంబర్ 3న నాటు పెట్టినట్లు చెప్పారు.ఆ వరినారు నాటిన రోజు నుండి ఎలాంటి ఎదుగుదల లేకుండా పోయినట్లు చెప్పారు. కొంతపైరు మాత్రం 25 రోజులకే పొట్టకు వచ్చి, కంకులు బయటకు వచ్చినట్లు చెప్పారు. ఇలా తన 10ఎకరాల పంట ఆగం కావడంతో సుమారు రూ.3 లక్షల నష్టం జరిగినట్లు చెప్పారు. ఇట్టి విత్తనాలు విక్రయించి, నష్టపోవుటకు కారణమైన సదరు డీలర్ యొక్క లైసెన్స్‌ను రద్దుచేసి, అతనిపై చట్టరీత్యా తగు చర్య తీసుకొని, నాకు న్యాయం చేయాలని కోరారు. ఈ విషయమై కలెక్టర్‌కు ఫిర్యాదుచేస్తానన్నారు.

## ఫకీర్‌పురంలో బెల్ట్ షాపులు నిషేధిస్తూ తీర్మానం

**నవతెలంగాణ-నాంపల్లి**

మండలంలోని ఫకీర్‌పురం గ్రామపంచాయతీలో బెల్టు షాపులను నిషేధిస్తూ గ్రామ ప్రజలు శనివారం గ్రామంలో ర్యాలీ నిర్వహించి గ్రామ సర్పంచ్ అందుగుల కవిత యాదయ్య ఆధ్వర్యంలో ఏకగ్రీవంగా తీర్మానం చేసి నాంపల్లి సబ్ ఇన్‌స్పెక్టర్ బి.లచ్చిరెడ్డి, ఎక్సైజ్ ఇన్‌స్పెక్టర్ వీరేశలింగంకు తీర్మాణ ప్రతులను అందజేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ గ్రామంలో బెల్ట్‌షాపుల నిషేధంతో పాటుగా గుడుంబాను కూడా అరికట్టి గ్రామాన్ని సంపూర్ణ మద్యపాన నిషేధ గ్రామంగా మార్చుతామని తెలిపారు. ఈ కార్యక్రమంలో నరేందర్‌రెడ్డి, వెంకటయ్య, మల్లయ్య, బాబు పాల్గొన్నారు.





## ఐఎన్‌టీఎస్‌ఓ ఒలంపియాడ్‌లో శ్రీ చైతన్య విద్యార్థుల ప్రతిభ

**నవతెలంగాణ-మిర్యాలగూడ రూరల్**

పట్టణంలోని కృష్ణకాలనీలో గల శ్రీ చైతన్య పాఠశాల విద్యార్థులు ఐఎన్‌టీఎస్‌ఓ ఒలం పియాడ్ మొదటి లెవెల్‌లో 289 మంది విద్యార్థులు తమ ప్రతిభ చాటారని ఆ పాఠశాల ప్రిన్సిపాల్ సుజిత శనివారం తెలిపారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ విద్యార్థులను చిన్నప్పటి నుంచి పోటీ పరీక్షలకు సంసిద్ధం చేస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో డీజీఎం సుధాకర్, కోఆర్డినేటర్ సృజన్ రాథోడ్, వైస్‌ప్రిన్సిపాల్ ఉపేందర్, ఉపాధ్యాయులు సత్యనారాయణ, వీరయ్య తదితరులు పాల్గొన్నారు.

# ఆరు గ్యారంటీల అమలు చారిత్రాత్మకమైనవి

- ఎమ్మెల్యే కుంభం అనిల్‌కుమార్‌రెడ్డి

**నవతెలంగాణ-బీబీనగర్**

తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం అధికారం చేపట్టాక ప్రజలకు ఇచ్చిన ఆర్గ్గారంటీల హామీని అమలు చేయడం ఒక చారిత్రాత్మకమైనదని భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్‌కుమార్‌రెడ్డి అన్నారు. శనివారం మండలంలోని రాఘవాపురం గ్రామంలో ఏర్పాటు చేసిన ప్రజా పాలన కార్యక్రమంలో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో ప్రజలు కు కాంగ్రెస్ పార్టీకి ఇచ్చిన అఖండ మెజార్టీ ని స్ఫూర్తిగా తీసుకొని ప్రజా పాలన ద్వారా ఆరు గ్యారంటీల పథకాలు అమలకు శ్రీకారం చుట్టిందని అన్నారు. ప్రజలకు ఇచ్చిన హామీలు నెరవేర్చడంలో కాంగ్రెస్ ప్రభుత్వం ముందు ఉంటుందని అన్నారు. గతంలో వైయస్ రాజశేఖర్ రెడ్డి ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రిగా ప్రమాణ స్వీకారం చేసిన మొదటి రోజునే 24 గంటల



ఉచిత కరెంటు తో పాటు రైతులకు రెండు లక్షల రుణమాఫీ ఏకకాలంలో చేయడంపై మొదటి సంతకం చేసిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వాన్ని తెలిపారు. కాబట్టి రాన్నునా రోజుల్లో మరిన్ని సంక్షేమ పథకాలు ప్రజలకు తీసుకువచ్చి అభివృద్ధి పదంలో రాష్ట్రాన్ని ముందు ఉంచుతామని అన్నారు. గత పాలకులు తెలంగాణ రాష్ట్రాన్ని అప్పులకూబిలో ఉంచారని అయినా కాంగ్రెస్ ప్రభుత్వం బెదరకుండా ప్రజలకు ఇచ్చిన హామీలు ఆర్థిక భారం అయినప్పటికీ హామీల నెరవేరుస్తుంది అని అన్నారు. అనంతరం మహిళల నుండి ప్రజాపాలన దరఖాస్తులను స్వీకరించారు. ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ రక్తం స్వప్న కృష్ణ ఉప సర్పంచ్ అంబటి మంగమ్మ చంద్రయ్య, పీడీ డిఆర్డిఏ నాగిరెడ్డి, స్పెషల్ అధికారి అన్నపూర్ణ, ఎంపీడీవో శ్రీవాణి, ఎమ్మార్వో శ్రీధర్, ఎంపీఓ స్వాతి, బీబీనగర్ ఎంపీటీసీ గోలి నరేందర్‌రెడ్డి, మాజీ జెడ్పీ చైర్మన్ కసిరెడ్డి నారాయణరెడ్డి మాజీ ఎంపిటిసి బండారు ఆగమయ్య గౌడ్ పొట్టోళ్ల శ్యామ్ గౌడ్, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు సురకంటి సత్తిరెడ్డి, బీబీనగర్ పట్టణ అధ్యక్షుడు పంజాల పెంటయ్య గౌడ్, నాయకులు బండారు కిషోర్ గౌడ్, సిద్ధగోని శ్రీకాంత్ గౌడ్, బండారు వెంకటేష్ గౌడ్, బుయ్య సంతోష్, తదితరులు పాల్గొన్నారు.

## డేటా నమోదు సక్రమంగా చేపట్టాలి

- కలెక్టర్ ఎస్.వెంకట్రావ్

**నవతెలంగాణ-సూర్యాపేటకలెక్టరేట్**

జిల్లాలో ప్రజా పాలన కార్యక్రమం ద్వారా ప్రజల నుండి స్వీకరించిన దరఖాస్తుల డేటా నమోదు సక్రమంగా చేపట్టాలని కలెక్టర్ ఎస్. వెంకట్రావ్ అన్నారు.శనివారం స్థానిక మున్సిపాలిటీలో చేపట్టిన డేటా నమోదు కార్యక్రమాన్ని ఆకస్మికంగా కలెక్టర్ తనిఖీ చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో ఐదు మున్సిపాలిటీలలో 100 టీమ్స్, అలాగే నాలుగు నియోజక వర్గాలలో 389 టీమ్స్‌ను ఏర్పాటు చేసి ఆయా కేంద్రాలలో ప్రజా పాలన ప్రజల నుండి స్వీకరించిన దరఖాస్తులను ప్రత్యేక అధికారుల సమక్షంలో నియమించిన డేటా ఎంట్రీ ఆపరేటర్స్ ద్వారా డేటా నమోదుచేపడ్తామన్నారు. మొదటి రోజు సాయంత్రం 5.00 వరకు నియోజక వారీగా 23 మండలాల్లో గల జి.పి.ల వార్డుల వారీగా తొలి రోజు 17661 అలాగే మున్సిపాలిటీలలోని వార్డుల వారీగా 5597 మొత్తం 23258 దరఖాస్తులను డేటా ఎంట్రీ చేశామన్నారు..ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ రామనుజులరెడ్డి, మెప్మా పీడీ రమేశ్‌నాయక్, ప్రత్యేకాధికారి జెడ్పీ సురేష్‌కుమార్ పాల్గొన్నారు.

## వైభవంగా క్యాంప్ కార్యాలయంలోకి ఎమ్మెల్యే బీఎల్ఆర్

**నవతెలంగాణ-మిర్యాలగూడ**



ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి శనివారం ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలోకి అడుగుపెట్టారు. ఈ కార్యక్రమానికి నియోజకవర్గ వ్యాప్తంగా కార్యకర్తలు, నాయకులు, ప్రజాప్రతి నిధులు పెద్దఎత్తున తరలివచ్చారు. హౌసింగ్ బోర్డ్‌లోని తననివాసం నుండి తన కుటుంబసభ్యులతో కలిసి వేలాది మంది కార్యకర్తలు నడుమ ర్యాలీగా బయలుదేరి క్యాంపు కార్యాలయానికి చేరుకున్నారు. అక్కడ ఆర్డీవో చెన్నయ్య, డీఎస్పీ వెంకటగిరి పుష్పగుచ్చం అందజేసి స్వాగతం పలికారు. ఆయా మతాలవారు ప్రత్యేక ప్రార్థనలు చేశారు.తన గెలుపునకు సహకరించిన కార్యకర్తలు ,నాయకులను స్వయంగా కలిసి అభినందించారు. నియోజవర్గ ప్రజలకు నిరంతరం అందుబాటులో ఉండి ప్రజా సమస్యల పరిష్కారం కోసం కృషి చేస్తానని ఎమ్మెల్యే హామీ ఇచ్చారు ఈ కార్యక్రమంలో డీసీసీ అధ్యక్షులు శంకర్‌నాయక్, స్కైలాబ్‌నాయక్, కిసాన్ సెల్ జిల్లా అధ్యక్షులు ముదిరెడ్డి నర్సిరెడ్డి, పగిడి రామలింగయాదవ్, గాయం ఉపేందర్‌రెడ్డి, కృష్ణయ్య, అర్జున్ నూకల వేణుగోపాల్‌రెడ్డి, గుండు నరేందర్, కౌన్సిలర్లు రవినాయక్, రామకృష్ణ, దేసిడి శేఖర్‌రెడ్డి, యాదగిరిరెడ్డి, రుణాల్‌రెడ్డి, బెజ్జంసాయి, చిలుకూరుబాలు, శాగం జలంధర్‌రెడ్డి, మొయిజ్, బల్గూరి శ్రీనివాస్‌పాల్గొన్నారు.



## జాతీయ సమక్యతా శిబిరానికి మహేష్ ఎంపిక

**నవతెలంగాణ-మిర్యాలగూడ**

జాతీయ సమైక్యత శిబిరానికి పట్టణంలోని కేఎన్ఎం డిగ్రీ కళాశాల విద్యార్థి మహేష్ ఎంపికయ్యాడు.ఎంఎల్ఆర్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ మేడ్చల్ మల్కాజిగిరి ,హైదరాబాద్ లో జరగబోయే నేషనల్ ఇంటిగ్రేషన్ క్యాంపునకు ఎన్ఎస్ఎస్ వాలంటీర్ మహేష్ ఎంపికయ్యాడని ఆ కళాశాల ప్రిన్సిపాల్ డా.భిక్షమయ్య తెలిపారు. శనివారం కళాశాలలో మహేష్ అభినందించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ మాట్లాడుతూ ఎన్ఎస్ఎస్ వాలంటీర్స్ తమ ప్రతిభను నేషనల్ ఇంటిగ్రేషన్ క్యాంపుల ద్వారా వెలికి తీయాలని వచ్చిన అవకాశాలను ఉపయోగించుకోవాలని కోరారు.తమ విద్యార్థి ప్రతిభను గుర్తించి ఎంపిక చేసిన మహాత్మాగాంధీ యూనివర్సిటీ వైస్‌ఛాన్సలర్ ప్రొఫెసర్ సీహెచ్.గోపాల్‌రెడ్డి,ఎన్ఎస్ఎస్ కో ఆర్డినేటర్ పి.మద్దిలేటి, ఇన్‌చార్జి రిజిస్ట్రార్ అల్వాల రవి ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో అకాడమిక్ కో ఆర్డినేటర్ టి.వెంకటరమణ, ఐక్యు ఏసీ కోఆర్డినేటర్ ఈ. రాంరెడ్డి, ఎన్ఎస్-ఎస్ యూనిట్ వన్ ప్రోగ్రాం ఆఫీసర్ ఎస్.కోటయ్య, ఎన్ఎస్ఎస్ యూనిట్ టు ప్రోగ్రాం ఆఫీసర్ జె.నరేందర్‌రెడ్డి ఉపన్యాస, ఉపన్యాసకేతర సిబ్బంది,విద్యార్థులు ఎన్ఎస్ఎస్ వాలంటీర్స్ పాల్గొన్నారు.

## నేను రాజీనామా చేస్తా... నీవు రాజీనామా చేయ్

- జగదీశ్‌రెడ్డి ఎన్నికలకు పోదాం
- ఎవరు 420 ప్రజలే తేలుస్తారు
- విలేకర్ల సమావేశంలో ఎమ్మెల్యే వీరేశం

**నవతెలంగాణ-నకిరేకల్**

నీవు చేసిన పనులలో ఎంత అవినీతి ఉందో ప్రజలే తేలుస్తారు..నేను రాజీనామా చేస్తా.. నీవు నీ పదవికి రాజీనామా చేయి. ఎన్నికలకు పోదాం.. ఎవరు 420 ప్రజలే తేలుస్తారని నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం మాజీ మంత్రి జగదీశ్‌రెడ్డికి సవాల్ విసిరారు.శనివారం ఎమ్మెల్యే పన్నాలగూడెంలోని తన క్యాంప్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో మాట్లాడారు.ధర్మారెడ్డి, పిల్లాయిపల్లి కాల్వ నిర్మాణం కోసం బినామీలకు కాంట్రాక్టులు ఇప్పించుకొని ఈ ప్రాంత ప్రజలకు నీళ్ల ఇవ్వకుండా మోసం చేసిన మాజీ మంత్రి జగదీశ్‌రెడ్డి ఒక 420 కాదా అని ప్రశ్నించారు. అదేవిధంగా మాజీ మంత్రి కేటీఆర్ నకిరేకల్ పట్టణంలో నువ్వు చేసిన శంకుస్థాపనలు, చేసిన పనుల్లో జరిగిన అవినీతిపనుల్లో నువ్వు 420 కాదా అంటూ మండిపడ్డారు.ప్రభుత్వం పైన అసత్య ఆరోపణలు చేసే నైతిక అర్హత జగదీశ్‌రెడ్డికి లేదన్నారు.గత ప్రభుత్వంలో నువ్వు చేపట్టిన శాఖపై అసెంబ్లీ సాక్షిగా జ్యుడీషియల్ ఎంక్వయిరీ వేయమని నువ్వే కోరుకున్నావని, నీ కోరిక మేరకు మా ప్రభుత్వం జ్యుడిషియల్ ఎంక్వైరీ వేపిస్తామని చెప్పగానే నువ్వు దోషిగా నిర్ధారణ అవుతావు కాబట్టే మా ప్రభుత్వంపై అనేక అసత్య ఆరోపణలు చేస్తున్నావని పేర్కొన్నారు. గతంలో నువ్వు మంత్రిగా ఉన్నప్పుడు ఎన్ని హామీలు ఇచ్చినవో ప్రతి ఉపన్యాసం, ఆధారాలతో నేను వస్తా అప్పుడు నువ్వు మోసగానివా కాదా అని ప్రజలు తేలుస్తారంటూ బహిరంగ చర్చకు సిద్ధమా అని సవాల్ విసిరారు. ప్రజలు బీఆర్ఎస్ పార్టీకి 9 సంవత్సరాలు అవకాశం



ఇచ్చినా ఏ ఒక్కరికి డబుల్ బెడ్ రూమ్ ఇళ్లు, కొత్త పెన్షన్లు , కొత్త రేషన్ కార్డులు ఇవ్వకుండా కాలయాపన చేశారని ఆరోపించారు.మా ముఖ్యమంత్రి మా ప్రభుత్వం పైన బీఆర్ఎస్ నాయకులు కేటీఆర్, హరీష్‌రావు, కడియం శ్రీహరి, పల్లా రాజేశ్వర్‌రెడ్డి అనేక అసత్య ఆరోపణలు చేస్తున్నారన్నారు.కాంగ్రెస్ ప్రభుత్వంపై మాజీ మంత్రి మాట్లాడిన ఆ మాటలను వెంటనే ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు. రాష్ట్ర ప్రజల దీవెనలతో కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన నెల రోజుల్లోపే రెండు స్కీంలను అమలు చేశామని, మిగతా ఐదు గ్యారంటీల కొరకు ప్రజా పాలనలో దరఖాస్తులు స్వీకరించామని అర్హులైన ప్రతి ఒక్కరికి ప్రభుత్వ పథకాలు అందిస్తామని స్పష్టం చేశారు. ఈ సమావేశంలో కాంగ్రెస్ నాయకులు పూజర్ల శంభయ్య, దైద రవీందర్, చామల శ్రీనివాస్, నకిరేకంటి ఏసు పాదం, పన్నాల రాఘవరెడ్డి, నాగులంచ వెంకటేశ్వరరావు, గాజుల సుకన్య, యాస కరుణాకర్‌రెడ్డి, కౌన్సిలర్లు కందాల భిక్షంరెడ్డి, గడ్డం స్వామి, బానోతు వెంకన్న, శీను, రాజు, గాదగోని కొండయ్య బ్రహ్మదేవర రమేష్, ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.



## దళితబంధు అవినీతిపై ఫిర్యాదు బాక్స్ ఏర్పాటు

**నవతెలంగాణ-తిరుమలగిరి**

తిరుమలగిరి మండలంలో దళిత బంధు పథకంపై లబ్దిదారులకు జరిగిన అవినీతి అలియాయపై ఎమ్మార్వో కార్యాలయంలో ఫిర్యాదు బాక్స్ ఏర్పాటు చేశామని ఎమ్మెల్యే మందుల సామేల్ అన్నారు. శనివారం తిరుమలగిరి మండలకేంద్రంలోని నూతనంగా ఏర్పాటు చేసిన కాంగ్రెస్ కార్యాలయాన్ని ఆయన ప్రారంభించి మాట్లాడారు. తుంగతుర్తి నియోజకవర్గంలో ఎన్నడూ లేని విధంగా భారీ మెజార్టీ అందించిన నియోజకవర్గ ప్రజలందరికీ కృతజ్ఞతలు తెలిపారు.ప్రతిఒక్కరికీ అనునిత్యం అందుబాటులో ఉండి కంటికి రెప్పలా కాపాడుకుంటానన్నారు. దళిత బాధితులు ఎవరెవరికి అన్యాయం జరిగిందనేది పేపర్‌లో రాసి బాక్స్‌లో వేయాలని తెలిపారు. త్వరలోనే వీటి మీద పరిశీలన చేసి సమస్యల పరిష్కారమయ్యేలా చూస్తానన్నారు.అనంతరం కాంగ్రెస్ మండలకమిటీ ఆధ్వర్యంలో అధ్యక్షులు ఎలిసోజు నరేష్ నూతన కాంగ్రెస్ కార్యాలయ ప్రారంభోత్సవం సందర్భంగా ఎమ్మెల్యే మందుల సామేల్ ను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఆ పార్టీ మండలఅధ్యక్షులు ఎలిసోజు నరేష్, పట్టణ అధ్యక్షులు పేరాల వీరేష్, వర్కింగ్ ప్రెసిడెంట్ ధరావత్ జమ్మిలాల్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు పాలకుర్తి అంజయ్య, సీనియర్ నాయకులు సుంకరి జనార్దన్, మూలఅశోక్‌రెడ్డి, కౌన్సిలర్ ప్రియలత రాముగౌడ్, బత్తులశ్రీను, తిరుమని యాదగిరి, నవీన్ తదితర నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## వ్యవసాయ న్యాయ పారామిలట్రీస్ వాళ్ళు పరిశీలించిన న్యాయమూర్తి



**నవతెలంగాణ-భువనగిరి**

రామన్నపేట్, ఆలేరు, చౌటుప్పల్ న్యాయ సేవ సంస్థకు అనుబందంగా న్యాయ సేవలు అందించటానికి ఏర్పాటుచేయబడిన ప్యానల్ న్యాయవాదులు, రిటైనర్ న్యాయవాదులు, జుడీషియల్ మెజిస్ట్రేట్ కోర్టులలో ఉన్న న్యాయ సహాయ న్యాయవాదులకు, వ్యవసాయ న్యాయ సహాయ శిభిరంలలో సేవలు నిర్వర్తిస్తున్న పారా లీగల్ వాలంటీర్లకు జిల్లా న్యాయ సేవ అధికార సంస్థ అధ్యక్షులు ,జిల్లా ప్రధాన న్యాయమూర్తి ఎ.జయరాజు, కార్యదర్శి అదనపు సీనియర్ సివిల్ జడ్జ్ కె. దశరథ రామయ్య సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా అధ్యక్షులు జిల్లా ప్రధాన న్యాయమూర్తి ఎ.జయరాజు న్యాయ సహాయ న్యాయవాదులను వారు అందిస్తున్న న్యాయ సేవలపై వివరాలు అడిగి తెలుసుకున్నారు. మెరుగైన సేవలు అందించటానికి తగిన సూచనలు చేశారు.రాజ్యాంగం పొందుపరిచిన ఆర్టికల్ 39ఎ ప్రకారం న్యాయ సహాయం అర్హులైనవారికి అందించటానికి న్యాయ సేవ అధికార సంస్థ చట్టం ఏర్పాటు అయ్యిందన్నారు. క్రిమినల్ లేదా సివిల్ కేసులలో అర్హులైన వారికి న్యాయ సేవలు అందించటం న్యాయ సేవ సంస్థలపై బాధ్యత ఉందన్నారు. వ్యవసాయ న్యాయ సహాయ శిభిరాలలో సేవలు అందిస్తున్న పారా లీగల్ వాలంటీర్ల సేవల తీరును, వారి నివేదికలను పరిశీలించారు. సరైన సలహాలు అందించి, జాతీయ న్యాయ సేవ పథకాలలో బాగంగా పేదరిక నిర్మూలనకై ఏర్పడిన జాతీయ న్యాయ సేవ పథకముపై అవగాహన కల్పించారు.

## నిరుపేదలకు అండగా బుసిరెడ్డి ఫౌండేషన్

**నవతెలంగాణ-పెద్దవూర**



గుర్రంపోడు మండలం, జూనూతల గ్రామానికి చెందిన వాకిటి లక్ష్మయ్య ముదిరాజ్ (75), అలాగే త్రిపురారం మండలం అంజనపల్లి గ్రామానికి చెందిన మడుపు భిక్షం (53)శనివారం అనారోగ్యంతో మృతి చెందారు. గ్రామస్తుల ద్వారా విషయం తెలుసుకొని బుసిరెడ్డి ఫౌండేషన్ చైర్మెన్ పాండు రంగారెడ్డి కుటుంబ సభ్యులను ఓదార్చి వారికి మనోధైర్యాన్ని ఇచ్చి మీకు అండగా నేనున్నానంటూ అంత్యక్రియలు అనంతరం అక్కడికి వచ్చిన బంధువులకు, మిత్రు లకు భోజనాలు పంపించారు. ఈసందర్భంగా మాట్లాడుతూ ఆర్థికంగా ఇబ్బందివున్న నిరుపేద కుటుంబాలకి బుసిరెడ్డి ఫౌండేషన్ ఎల్లపుడు అన్నదానం చేయడానికి సిద్ధంగా ఉంటుందన్నారు.సహాయం కోసం టోల్ ఫ్రీ నెంబర్ 9581742356 ను సంప్రదించాలని కోరారు.ఈ కార్యక్రమంలో ఫౌండేషన్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## హైకోర్టు స్టేతో ఆగిన అవిశ్వాస తీర్మానం

- నైరాశ్యంలో నందికొండ కౌన్సిలర్లు

**నవతెలంగాణ-నాగార్జునసాగర్**

నందికొండ మున్సిపల్ చైర్మెన్,వైస్‌చైర్మెన్‌పై శనివారం అవిశ్వాసం ఉండగా.. హైకోర్టు ఉత్తర్వులతో మున్సిపల్ చైర్మెన్,వైస్‌చైర్మెన్లపై అవిశ్వాస బలనిరూపణ ప్రక్రియ నిలిచిపోయింది.నందికొండ మున్సిపల్ చైర్‌పర్సన్ కర్ణ అనూషరెడ్డి, వైస్‌చైర్మెన్ మంద రఘువీర్(బిన్నీ) లపై అధికార, ప్రతిపక్ష పార్టీలకు చెందిన 9 మంది కౌన్సిలర్లు, పార్టీలకు అతీతంగా అభ్యర్థులు కలిసి కొంత కాలం కింద కలెక్టర్‌ను కలిసి అవిశ్వాస తీర్మానం ప్రవేశపెట్టాలని వినతిపత్రం అందజేశారు.కలెక్టర్ ఆదేశాల మేరకు శనివారం మున్సిపల్ చైర్మెన్,వైస్‌చైర్మెన్లపై అవిశ్వాస తీర్మానం ప్రవేశపెడుతున్నట్లు సదరు కౌన్సిలర్లకు డిసెంబర్ 18న ప్రొసీడింగ్ అధికారి, ఆర్డీవో నోటీసులు అందజేశారు. అవిశ్వాస తీర్మానాన్ని రద్దు చేయాలని కోరుతూ చైర్‌పర్సన్, వైస్‌చైర్మెన్ కోర్టును ఆశ్రయించారు.విచారించిన హైకోర్టు చైర్‌పర్సన్, వైస్ చైర్‌పర్సన్లపై అవిశ్వాస తీర్మానాలను నిలిపివేయాలని ఉత్తర్వులు జారీ చేసింది.దీంతో కౌన్సిలర్లు నైరాశ్యంలో పడ్డారు. జరిగిన తప్పిదాన్ని అన్వేషిస్తున్నారు.






## అర్హులందరికీ సంక్షేమ పథకాలు అందించాలి

**నవతెలంగాణ-మిర్యాలగూడ**

అర్హులైన పేదలందరికీ తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వం సంక్షేమ పథకాలు అందించాలని సీపీఐ(ఎం) జిల్లా కమిటీ సభ్యులు డాక్టర్ మల్లు గౌతమ్‌రెడ్డి, పాదూరి శశిధర్‌రెడ్డి కోరారు.



శనివారం స్థానిక సీపీఐ(ఎం) కార్యాలయంలో వారు విలేకర్లతో మాట్లాడారు.ఎన్నికలకు ముందు ఇచ్చిన హామీలన్నింటిని అమలు చేయాలని కోరారు.అభయహస్తం పేరిట అమలు చేయనున్న సంక్షేమపథకాలు వెంటనే అర్హులైన పేదలకు అందించాలన్నారు. తెల్ల రేషన్‌కార్డులు, మహాలక్ష్మి పథకం కింద ఆడపడుచులకు రూ.2500 ఆర్థిక సహాయం, 500 రూపాయలకు గ్యాస్ ఇవ్వాలన్నారు.ఇళ్లు లేని పేదలకు ఇంటి స్థలంతో పాటు ఇళ్లు నిర్మించుకునేందుకు రూ.5 లక్షల ఆర్థికసహాయం వెంటనే అందించాలన్నారు. అర్హులైన పెన్షన్ దారులకు పెన్షన్ మంజూరు చేయాలని, 200 యూనిట్లకు ఉన్న విద్యుత్ వినియోగదారులకు ఉచిత విద్యుత్ అందించాలని కోరారు. అదేవిధంగా రైతులకు పెట్టుబడి సాయం, రైతు బీమా, రుణమాఫీ వెంటనే అమలు చేయాలన్నారు. ఉపాధి కోసం ఇతర ప్రాంతాలకు వెళ్లినందున దరఖాస్తుల స్వీకరణ గడువు పొడిగించాలని డిమాండ్ చేశారు.ఈ సమావేశంలో సీపీఐ(ఎం) నాయకులు గుంటోజు వీరాచారి, పగిడోజురామ్మూర్తి, గుణగంటి రామచంద్ర,రామారావు,శివ రాజు తదితరులు పాల్గొన్నారు.

## చలో అసెంబ్లీ ముట్టడిని విజయవంతం చేయండి

**నవతెలంగాణ-చింతపల్లి**

భారత విద్యార్థి ఫెడరేషన్ ఎస్ఎఫ్ఐ దేవరకొండ డివిజన్ కమిటీ ఆధ్వర్యంలో ఎస్ఎఫ్ఐ చలో పార్లమెంట్ ముట్టడి విజయవంతం కోసం పోస్టర్లను చింతపల్లి ప్రభుత్వ జూనియర్ కళాశాలలో శనివారం ఆవిష్కరించారు.ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ దేవరకొండ డివిజన్ అధ్యక్ష కార్యదర్శులు రామావత్ లక్ష్మణ్, బుడిగ వెంకటేష్ మాట్లాడారు.భారతదేశ విద్య రంగాన్ని కాపాడుకుందాం దేశాన్ని కాపాడుదామనే లక్ష్యంతోటి జనవరి 12న ఐక్య విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో నిర్వహిస్తున్నట్టు తెలిపారు..సిలబస్ మార్పులు చేసి ఆర్ఎస్ఎస్ భావజాలతో పాఠ్యాంశాలు నింపే ప్రయత్నం చేస్తున్నారని, విద్యారంగంలో అన్ని కీలకమైన పోస్టులలో ఆర్ఎస్ఎస్, బీజేపీ సంబంధించిన వ్యక్తులను నింపుతున్నారని విమర్శించారు.ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ మండల కార్యదర్శి మల్లిగారి శివ శ్రీధర్,శైలజ,అఖిల, దివ్య,దీపిక,అనూష, శ్రావణ్,ఇమ్రాన్ సురేష్,ఆంజనేయులు, రాజు తదితరులు పాల్గొన్నారు.



## అభయస్తం దరఖాస్తుల స్వీకరణ

**నవతెలంగాణ-చింతపల్లి**



చింతపల్లి మండలంలోని కురుమేడు, గొల్లపల్లి,సాయిరెడ్డి గూడెం తదితర గ్రామపంచాయతీ కార్యాలయాలలో గ్యారెంటీల దరఖాస్తులను స్వీకరించారు.ఈ కార్యక్రమంలో అనంతరం సర్పంచ్ రాటకొండ రుద్రమదేవి నరేంద్రప్రసాద్, కేశగోని రవీందర్‌గౌడ్, ఎంపీడీఓ రాజు,వీఓఏలు కురుమేటి చైతన్య, విజయలక్ష్మి, వికలాంగుల జిల్లా అధ్యక్షుడు జెల్లా నర్సింహాగౌడ్ పాల్గొన్నారు.

## నిందితుల రిమాండ్

**నవతెలంగాణ-కొండమల్లేపల్లి**



రెండు బైక్‌లను,రూ.90 వేల నగదును అపహరించిన ముగ్గురు నిందితులను నిఘా ఉంచి చాకచక్యంగా పట్టుకొని అరెస్టు చేసి డిమాండ్‌కు తరలించామని సీఐ రాఘవేందం రెడ్డి, ఎస్సై వీరబాబులు తెలిపారు.శనివారం స్థానిక పోలీస్‌స్టేషన్ ఆవరణలో వివరాలు వెల్లడించారు.ఈనెల ఒకటో తేదీన కొండమల్లేపల్లి పట్టణంలో జేబీ కాలనీలో పట్టణానికి చెందినటువంటి రమావత్ ఫులిసింగ్ తండ్రి బిచ్చు ఇంట్లో మధ్యాహ్నం చొరబడి రూ.90వేల నగదును అపహరించారు.ఈ విషయంపై పోలీసులకు ఫిర్యాదు చేయడంతో నిఘా ఉంచి పోలీసులు పట్టణానికి చెందిన దేవరాయ సత్యనారాయణ అరెస్టుచేశారు.కొండమల్లేపల్లి పట్టణం పాత ఊరు గ్రామానికి చెందిన బోడ యాదయ్యకు చెందిన ద్విచక్ర వాహనమైనబుల్లెట్ బండిని అక్టోబర్ 27వ తేదీన గుర్తు తెలియని వ్యక్తులు దొంగిలించడంతో బాధితుడు స్టేషన్‌లో ఫిర్యాదు చేయగా కేసు నమోదు చేసుకున్న నిందితుల కోసం నిఘా ఉంచగా శనివారం తిప్పర్తి మండలం కాజీ రామారావు గ్రామానికి చెందిన గంటకంపు యాదయ్య కుమారుడు మధు కుమార్ మరియు కారం శ్రీకాంత్ అలియాస్ బుడ్డి అలియాస్ డైమండ్ తండ్రి స్వామి బంజారాకాలనీ కోదాడ చెందినఇద్దరు నిందితులు ఒక బుల్లెట్‌ను,పల్సర్ బైక్‌ను దొంగలించగా నకిరేకల్ పోలీస్‌స్టేషన్‌లో కేసు నమోదైంది. శనివారం పోలీసులు వారిని అరెస్టు చేసి రిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో ఐడీ పార్టీ సిబ్బంది హేమునాయక్, భాస్కర్ ,వెంకటేశ్వర్లు, నగేష్, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## ప్రజా సంక్షేమం కోసం ప్రజాపాలన

**నవతెలంగాణ-భువనగిరిరూరల్**

మండలంలోని అనం తారం, వడపర్తి, బండ సోమరం గ్రామలలో నిర్వహించిన ప్రజాపాలన కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి హాజరై, మాట్లాడారు. వడపర్తి గ్రామంలో గ్రామ సర్పంచ్ ఎలిమినేటి కృష్ణారెడ్డి ఆధ్వర్యంలో ప్రజాపాలన కార్యక్రమం నిర్వహించగా, భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి, మాజీ జిల్లా పరిషత్ చైర్మెన్ కసిరెడ్డి నారాయణరెడ్డిలు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం యొక్క 6గ్యారంటీలు పథకాల గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో భువనగిరి ఎంపీపీ నరాల నిర్మల వెంకటస్వామి యాదవ్, జెడ్పీటీసీ సుబ్బారు బీరు మల్లయ్య, స్పెషల్ ఆఫీసర్ శ్రీనివాసరావు, డీఆర్‌డీఓ నాగిరెడ్డి, తాసిల్దార్ అంజిరెడ్డి, ఎంపీడీవో నరేందర్ రెడ్డి, భువనగిరి కౌన్సిలర్లు పోత్నాక్ ప్రమోద్ కుమార్, తంగేల పల్లి రవికుమార్, ఫకీర్ కొండల్ రెడ్డి, ఎల్లముల జంగయ్య యాదవ్, నానం పద్మకృష్ణ గౌడ్, చిన్నం శ్రీనివాస్, ఎడ్ల శ్రీనివాస్, కార్యక్రమానికి హాజరైన అధికారులు హాజరయ్యారు.

## డీజే జయరాజుకి సన్మానం

**నవతెలంగాణ-భువనగిరి**

నూతనంగా వచ్చిన జిల్లా జడ్జిగా జయరాజును శనివారం ఆలిండియా లాయర్స్ యూనియన్ ఐలు జిల్లా కమిటీ ఆధ్వర్యంలో సన్మానం చేశారు. అనంతరం రాజ్యాంగం ప్రజలు అనే అంశం మీద నిర్వహించిన జాతీయ సెమినార్ సావనీర్‌ను అందజేశారు. జిల్లాలో ఉన్న సమస్యలను జిల్లాజడ్జి జయరాజ్ దృష్టికి తీసుకురావడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఐలు జిల్లా అధ్యక్షుడు మామిడి వెంకట్ రెడ్డి, భువనగిరి బార్ అసోసియేషన్ అధ్యక్ష కార్యదర్శులు నాగారం అంజయ్య, చింతల రాజశేఖర్‌రెడ్డి, జిల్లా ఉపాధ్యక్షుడు తడక మోహన్, భువనగిరి బారసోసియేషన్ మాజీ అధ్యక్షులు గోదావెంకటేశ్వర్లు, బర్ల డేవిడ్, జెల్లా రమేష్, స్వాతి, బాలగోని రాజశేఖర్, స్వామి శ్రీశైలం సత్తయ్య, జంగయ్య, కిరణ్ ,చింతల రాజు, పాల్గొన్నారు.

## అభయ హస్తంకు భారీగా దరఖాస్తులు

**నవతెలంగాణ-చౌటుప్పల్‌రూరల్**

ప్రజా పాలన ద్వారా అభయ హస్తం 6 గ్యారెంటీ సంక్షేమ పథకాలకు శనివారం లబ్ధిదారులు భారీగా దరఖాస్తులు చేసుకున్నారు. చౌటుప్పల్ మండలంలోని పీపల్ పహాడ్ ఎనగండితండ చిన్న కొండూరు గ్రామాలలో 1865 ప్రజలు ఆరు గ్యారంటీ పథకాలకు దరఖాస్తులు చేసు కున్నారు. ఈ సందర్భంగా చౌటుప్పల్ ఎంపీపీ వెంకటరెడ్డి మాట్లాడుతూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో ఆరు గ్యారెంటీ పథకాలను త్వరలో నిజమైన లబ్ధదారులకు కమిటీలు వేసి అందజేస్తారని అన్నారు.బీఆర్ఎస్ ప్రభుత్వంలో నిజమైన లబ్ధిదారులకు అన్యాయం జరిగిందని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో వైస్ ఎంపీపీ ఉప్పు భద్రయ్య, మండల ప్రత్యేక అధికారి శ్రీలక్ష్మి తహసిల్దార్ హరికృష్ణ ఎంపీడీవో సందీప్ కుమార్ వ్యవసాయ అధికారి నాగరాజు సర్పంచులు రాణి రంగారెడ్డి, కరంటోతు నరసింహ నాయక్ ,బక్క స్వప్నశ్రీనాథ్ ,ఎంపీటీసీలు దోసపాటి జ్యోతి జంగయ్యగౌడ్, చిన్నబోయిన వెంకటేష్ ,తదితరులు పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాదంలో వృద్ధుడు మృతి

**నవతెలంగాణ-నార్కట్‌పల్లి**

రోడ్డు ప్రమాదంలో వృద్ధుడు మృతి చెందిన సంఘటన శనివారం మండల పరిధిలోని చిన్న తుమ్మలగూడెం గ్రామంలో చోటుచేసుకుంది స్థానిక పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. అక్కనపల్లి గ్రామానికి చెందిన ముద్దం రామచంద్రు (77) స్కూటీ పై కక్కిరిని గ్రామానికి వెళ్తుండగా ట్రాక్టర్ ఢీకొట్టింది దీంతో రామచంద్రం అక్కడికక్కడే మృతిచెందగా ద్విచక్ర వాహనంపై వెనక కూర్చున్న ముద్దం అంజయ్యకు గాయాలైనట్లు పేర్కొన్నారు . ఏ ఎస్ ఐ నర్సిరెడ్డి కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## హామీలన్నీ వంద రోజుల్లో అమలు చేయాలి

**నవతెలంగాణ-మర్రిగూడ**

ప్రభుత్వం ఎన్నికల సందర్భంగా ప్రజలకు ఇచ్చిన హామీలన్నీ వంద రోజుల్లో పూర్తి చేయాలని సీపీఐ(ఎం) మండల కార్యదర్శి ఏర్పుల యాదయ్య అన్నారు. శనివారం మండల కేంద్రంలోని పార్టీ కార్యాలయంలో పార్టీ మండల కమిటీ సభ్యులు నీలకంఠం రాములు అధ్యక్షతన జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడారు.డిసెంబర్ 28 నుండి జనవరి 6 వరకు జరిగిన ప్రజాపాలన కార్యక్రమంలో వచ్చిన దరఖాస్తులను త్వరగా పరిశీలించి,లబ్దిదారులను గుర్తించి పథకాలను అమలు చేయాలన్నారు.భూమిలేని నిరుపేదలను గుర్తించి పోరంబోకు,బంజారాయి వంటి ప్రభుత్వ భూములను ఇవ్వాలని కోరారు.ఈ కార్యక్రమంలో మండల కమిటీ సభ్యులు కొట్టం యాదయ్య, ఉప్పునూతల వెంకటయ్య, మైలసత్తయ్య,గిరి వెంకటయ్య, నీలకంఠం యాదయ్య, ఎడ్ల అంజయ్య,మాడుగుల యాదయ్య పాల్గొన్నారు.

## వెంకేపల్లి గ్రామ పంచాయతీలో ఏం జరుగుతుంది

**నవతెలంగాణ-మర్రిగూడ**

మండలంలోని వెంకేపల్లి గ్రామపంచాయతీలో అసలేం జరుగుతుందని మండల వ్యాప్తంగా ప్రస్తుతం చర్చనీయాంశంగా మారింది.నిధులు దుర్వినియోగం చేశారని సర్పంచ్ కొర్ర శ్రీను నాయక్ పై తోటి పాలకవర్గం సభ్యులతో పాటు గ్రామస్తులు పెద్ద ఎత్తున ఆరోపణలు చేస్తున్నారు.అదేమీ కాదు తన రాజకీయ ఎదుగుదలను ఓర్వలేక రాజకీయంగా దెబ్బతీయాలనే ఉద్దేశంతో కొంతమంది వార్డు మెంబర్లు కుట్రపూరితంగా చేస్తున్న చర్య అని సర్పంచ్ అంటున్నారు.లేదు పంచాయతీ నిధులలో అక్రమాలు జరిగాయని ఆధారాలతో సహా నిరూపిస్తామని వార్డు మెంబర్లతో పాటు గ్రామస్తులు వాపోతున్నారు.ఇలా ఒకరిపై ఒకరు గత కొన్ని రోజుల తరబడి నిందారోపణలు చేసుకుంటున్నారు.మరోవైపు అధికారులు నిమ్మకు నేరెత్తినట్టుగా ఉన్నారని, అధికారులే అవినీతికి ఆసరాగా నిలుస్తున్నారని గ్రామస్తులు మండిపడుతున్నారు. ఏదో తుతూ మంత్రంగా విచారణ చేసి తప్పుడు నివేదికను డిపిఓకు సమర్పించారని రెండోసారి క్షేత్రస్థాయిలో అవినీతిపై విచారణ జరపాలని శుక్రవారం గ్రామస్తులు ఎంపీడీవో కార్యాలయం నందు ధర్నా నిర్వహించి ఎంపీడీవో జే వెంకటేశ్వరరావుకు వినతిపత్రం అందజేశారు.అధికారులను వివరణ కోరగా గ్రామపంచాయతీలో ఎలాంటి నిధుల దుర్వినియోగం జరగలేదని గతంలోనే విచారణ చేసి డిపిఓ కు నివేదికను సమర్పించామని వెల్లడిస్తున్నారు. ఏదేమైనా పలు కథనాలలో వైరల్ అవుతున్నా ఈ అంశంపై అధికారులు స్పందించి విచారణ చేసి మరోసారి ఒక స్పష్టమైన వివరణ ఇవ్వవలసిందిగా పలువురు కోరుతున్నారు.

## నేడు జాతీయ సఫాయి కర్మచారిల కమిషన్ సభ్యులు డాక్టర్ పిపి.వవా రాక

- **ఇంఛార్జి జిల్లా కలెక్టర్ హేమంత కేశవ్ పాటిల్**

**నవతెలంగాణ-నల్గొండకలెక్టరేట్**



కేంద్ర సామాజిక న్యాయం, సాధికారికత మంత్రిత్వ శాఖ సంబంధించిన జాతీయ సఫాయి కర్మచారిల కమిషన్ సభ్యులు పిపి.వవా నిర్వహించే సమావేశాలకు అధికారులు సిద్ధంగా ఉండాలని ఇన్చార్జి జిల్లా కలెక్టర్ హేమంత కేశవ్ పాటిల్ ఆదేశించారు. శనివారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో సంబంధిత అధికారులతో సన్నాహక సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, సామాజిక న్యాయం, సాధికారిత మంత్రిత్వ శాఖ కు సంబంధించి సఫాయి కర్మచారిల జాతీయ కమిషన్, సభ్యులు డాక్టర్ పిపి. వవా నేడు జిల్లాకు రానున్నారని,ఆయన పర్యటనకు ప్రోటో కాల్ ప్రాకారం ఏర్పాట్లు చేయాలని నల్లగొండ ఆర్డిఓ ను ఆదేశించారు. కమిషన్ సభ్యులు 8వ తేదీన మొదటగా అన్ని మున్సిపాలిటీల సమావేశం నిర్వహిస్తున్న అందుకు తగిన ఏర్పాట్లు చేయాలని మున్సిపల్ కమిషనర్ ను ఆదేశించారు. కమిషన్ సభ్యుల పర్యటన దృష్ట సమావేశానికి పూర్తి నివేదికలతో మున్సిపల్ కమిషనర్లు హాజరుకావాలని ఆయన కోరారు. అనంతరం మధ్యాహ్నం కలెక్టరేట్లో నిర్వహించే సమావేశంలో జిల్లా అధికారులు అంతా పూర్తిస్థాయి నివేదికలతో సంసిద్ధంగా ఉండాలని అధికారులకు సూచించారు. కమిషన్ సభ్యుల పర్యటనలో భాగంగా ఏర్పాటు చేసే సమావేశాలకు విధిగా ఎవరెవరు హాజరుకావాల్లో వారికి తగు సమాచారం అందించాలని ఆయన అధికారులను కోరారు. కమిషన్ సభ్యుల పర్యటన విధుల పట్ల ఎవరైనా అలసత్వం వహించినట్లయితే తగు చర్యలు తీసుకుంటామని ఆయన అధికారులను హెచ్చరించారు.ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ రెవెన్యూ జే. శ్రీనివాస్, ఆర్డీవోలు రవి, చెన్నయ్య, మున్సిపల్ కమిషనర్ వెంకటేశ్వర్లు, అన్ని శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు.

## నెల్లికల్ లిఫ్ట్ పనులను వేగవంతం చేయాలి

- **మాజీ సీఎల్పీ జానారెడ్డి,ఎమ్మెల్యే జయవీర్ రెడ్డి**

**నవతెలంగాణ-నాగార్జునసాగర్**

నెల్లికల్ లిఫ్టు పనులను వేగవంతం చేయాలని మాజీ సేల్పీ నేత మాజీ మంత్రి జానారెడ్డి, నాగార్జునసాగర్ ఎమ్మెల్యే జయవీర్ రెడ్డి ఎన్.ఎస్పి అధికారులకు సూచించారు. నాగార్జునసాగర్ హిల్ కాలనీలోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో ఎన్ఎస్పి అధికారులతో శనివారం సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా లిఫ్ట్ ఇరిగేషన్ డిజైన్ నిర్మాణ పనులు పురోగతి ఆయకట్టు విస్తీర్ణం పై అధికారులతో సమీక్ష జరిపారు. లిఫ్టు పథకం నిర్మాణ పనుల వేగం పెంచాలని త్వరితగతిన పూర్తయ్యే విధంగా చర్యలు చేపట్టాలని జానారెడ్డి అధికారులను ఆదేశించారు. అలాగే గత ప్రభుత్వం చేపట్టిన పనులు మరియు చేపట్టవలసిన పనులపై ఎన్ఎస్పి అధికారులను అడిగి తెలుసుకున్నారు. అనంతరం వారు మాట్లాడుతూ నెల్లికల్ లిఫ్ట్ పనులను పూర్తి చేసి నెల్లికల్ లిఫ్ట్ పరిధిలోని రైతాంగానికి సాగు నిరందిస్తామని గత పాలకులు ప్రగల్బాలు పలికారని లిఫ్ట్ పనుల విషయంలో ఎక్కడ వేసిన గొంగళి అక్కడే ఉందని అన్నారు.కాంగ్రెస్ హయాంలో నెల్లికల్ లిఫ్ట్ పనులను పూర్తి చేసి తిరుమలగిరి సాగర్ మండలంలోని 24,886ఎకరాల బీడు భూములకు సాగు నీరందిస్తామని అన్నారు.ఈ సమీక్ష సమావేశంలో ఇరిగేషన్ శాఖ సి.ఈ అజయ్ కుమార్,ఎస్.ఈ నాగేశ్వరరావు,ఈ.ఈ మల్లికార్జున మరియు సిబ్బంది పాల్గొన్నారు.

## ప్రజలు మార్పు కోరుకున్నారు

**నవతెలంగాణ-నార్కట్‌పల్లి**

గత ప్రభుత్వం ప్రజల విశ్వాసం కోల్పోయిందని ప్రజలు మార్పు కోరుకుని కాంగ్రెస్ ప్రభుత్వం కు అధికారం ఇచ్చారని ఎమ్మెల్యే వేముల వీరేశం పేర్కొన్నారు శనివారం మండల పరిధిలోని తొండ్ల యి , మాంద్ర గ్రామంలో జరిగిన అభయ హస్తం, గ్రామ సభల్లో పాల్గొని మాట్లాడారు.ఈ రాష్టంలో మార్పు కావాలని ప్రజలు కోరుకొని - ప్రజా ప్రభుత్వం తీసుకవచ్చారు.ప్రభుత్వం ఏర్పడిన 48 గంటల్లో నే మహిళలకు ఉచ్చిత బస్సు ప్రయాణ సౌకర్యం కల్పించి, ఆరోగ్య పథకం కింద 10 లక్షలకు ఆరోగ్యశ్రీ పెంపు స్కీమ్ లను అమలు చేశాం అన్నారు.గత ప్రభుత్వంలో పింఛన్లు, రేషన్ కార్డులు ఇవ్వలేదు ప్రతి పేద కుటుంబాలకు పథకాలకు అందిస్తాంఈ జనవరి నుండి వచ్చే జనవరి వరకు నిరుద్యోగ యువతకు 2 లక్షలు ఉద్యోగాలు కల్పిస్తాం నార్కెట్‌పల్లి నుండి మాంద్ర వరకు డబుల్ రోడ్డును నిర్మాణం చేసుకుందాం మాంద్ర గ్రామంలో ప్రభుత్వ ఆసుపత్రి నిర్మాణం చేస్తామని హామీ ఇచ్చారు. గ్రామ సభల్లో ఎంపీపీ సూది రెడ్డి నరేందర్ రెడ్డి మండల ప్రత్యేక అధికారి వెంకయ్య, తాసిల్దార్ పద్మ, ఎంపీడీవో గుండగోని యాదగిరి గౌడ్, ఆ గ్రామాల సర్పంచులు, బింగి కొండయ్య, దొండ సౌమ్య రమేష్, డిప్యూటీ తాసిల్దార్ ఆజం ఖాన్, ఎం పి ఓ సత్య నారాయణ మండల విద్యాధికారి కుకుట్లల నరసింహ పంచాయతీరాజ్ ఏఈ, మోహన్ కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు బత్తుల ఉషయ్య , నాయకులు అలుగుబెల్లి వివేకానంద రెడ్డి బింగి మహేష్, తదితరులు పాల్గొన్నారు. మాంద్ర గ్రామంలో అభివృద్ధి పనులకు శంకుస్థాపన మండల పరిధిలోని మాంద్ర గ్రామంలో 10 లక్షల వ్యయంతో సిసి రోడ్లు, 05 లక్షలు రూపాయలతో కల్వర్టు నిర్మాణం పనులకు, మహిళాల కుట్టు మిషన్లు కేంద్రాని ఎమ్మెల్యే వేముల వీరేశం ప్రారంభించారు.

## 27న ఎంపీటీసీల ప్రత్యేక సమావేశం

- **ఎంపీటీసీలకు నోటీసులు పంపిన చౌటుప్పల్ ఆర్డీవో**

**నవతెలంగాణ-రామన్నపేట**

ఇటీవల స్థానిక ఎంపీపీ కన్నెబోయిన జ్యోతిపై అవిశ్వాసం ప్రకటిస్తూ ఎంపీటీసీలు అవిశ్వాస తీర్మానాన్ని చౌటుప్పల్ ఆర్డీవోకు అందజేసిన నేపథ్యంలో చౌటుప్పల్ ఆర్డీవో ఎంపీపీ కన్నబోయిన జ్యోతితోసహా ఎంపిటిసిలందరికీ బల నిరూపణ చేసుకోవాలని శనివారం నోటీసులు అందజేసినట్లు సమాచారం. ఈనెల 27న బలనిరూపణ కోసం ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేస్తున్నట్లు నోటీసులో పేర్కొన్నారు. తెలంగాణ పంచాయతీ రాజ్ చట్టం 2018 సెక్షన్ 263లోని సబ్ సెక్షన్ (1) ఈ చట్టంలోని నిబంధనల ప్రకారం, మండల ప్రజా పరిషత్ సమావేశం మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో ఈనెల 27న ఉదయం 11 గంటలకు అవిశ్వాసంపై ప్రత్యేక సమావేశం నిర్వహిస్తున్నట్లు నోటీసులో చౌటుప్పల్ ఆర్డీవో పేర్కొన్నారు. ఎంపీటీసీలకు నోటీసులు చేరడంతో ఎంపీపీ జ్యోతి పై అవిశ్వాస తీర్మానంపై బల నిరూపణకు రంగం సిద్ధమైనట్లు చర్చలు సాగుతున్నాయి. మొత్తం మండలంలో 15 మంది ఎంపీటీసీలు ఉండగా సిపిఐఎం పార్టీ ఎంపీటీసీలు ముగ్గురు, కాంగ్రెస్ పార్టీ ఎంపీటీసీలు ఏడుగురు ఉండగా బిఆర్ఎస్ పార్టీకి ఐదుగురున్నారు. సిపిఐ(ఎం) పార్టీ, కాంగ్రెస్ పార్టీ ఎంపీటీసీలు పదిమంది అవిశ్వాసం ప్రకటిస్తూ ఆర్డీవోకు ఇటీవల తీర్మానం అందజేసిన విషయం తెలిసిందే.

## కుక్కలు, కోతుల బెడదను అరికట్టాలి

**నవతెలంగాణ-రామన్నపేట**

మండలంలోని వెల్లంకి గ్రామంలో ప్రజలు, విద్యార్థులు కోతులు, కుక్కల ద్వారా ఎదుర్కొంటున్న ఇబ్బందులను అరికట్టాలని టిఎస్ఎస్ఎఫ్ రాష్ట్ర కార్యనిర్వాహణ కార్యదర్శి నకిరేకంటి గణేష్ డిమాండ్ చేశారు. శనివారం మండలంలోని వెల్లంకి గ్రామ ప్రాథమిక పాఠశాలలో ఉదయపు అల్పాహారాన్ని పరిశీలించారు. విద్యార్థులకు ఇంకా నాణ్యమైన ఆహార పదార్థాలను అందించాలని అధికారులకు వినతిపత్రం అందజేశారు. అనంతరం గ్రామ సర్పంచ్ ఎడ్ల మహేందర్ రెడ్డి కి పాఠశాలలో విద్యార్థులు, గ్రామంలో ప్రజలు కుక్కలు, కోతుల విచ్చలవిడి సంచారం ద్వారా ఎదుర్కొంటున్న ఇబ్బందులను పరిష్కరించాలని కోరుతూ వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యాదాద్రి భువనగిరి జిల్లాలో అన్ని ప్రాథమిక పాఠశాలలో, ప్రాథమిక ఉన్నత, ఉన్నత పాఠశాలలో కోతుల బెరద ఎక్కువైపోయిందాన్నారు. కోతులు పాఠశాల లోపలికి ప్రవేశించి పిల్లలను భయభ్రాంతులకు గురి చేయడమే కాకుండా గాయపరుస్తున్నాయని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. అధికారులు స్పందించిన తగిన చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. ఆయన వెంట ఆ సంఘం నాయకులు కుర్మ మహేందర్ ఉన్నారు.

## వ్యక్తిఆచూకీ తెలపగలరు

**నవతెలంగాణ-వేములపల్లి**

ఫోటోలో కనిపిస్తున్న వ్యక్తి ఆచూకీ తెలపాలని కుటుంబ సభ్యులు శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. మాడుగులపల్లి మండలం పాములపాడు గ్రామానికి చెందిన నంద్యాల సైదులు జానకమ్మ కుమారుడైన నంద్యాల విజయ్ (17) ఈ నెల నాలుగు నుండి కనిపించడం లేదు.ఆచూకీ తెలిసినవారు ఈ కింది నెంబర్లకు ఫోన్ చేయగలరని తెలిపారు.9705150651